# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

సోమవారం

16.02.2026


## మునగాలమండలకేంద్రంలో ఘనంగా“పార్వతిగంగాధరస్వామి వార్ల కళ్యాణమహోత్సవం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 15**

మునగాల:మహాశివరాత్రి పురస్కరించుకొని మండల కేంద్రలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి గంగాధర స్వామివార్ల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయ అర్చకులు తెల్లవారుజామునే నుంచే వేద మంత్రోచ్చారణల మధ్యన శివుడికి అర్చనలు, అభిషేకాలు, రుద్రాభిషేకం లింగార్చన పూజలు ప్రారంభించారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరినీరు, పంచామృతాలతో స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో పాల్గొని “ఓం నమఃశివాయ“ నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు, ఉదయం 11:30 నిమిషాలకు ఉత్తరాషాడ నక్షత్ర యుక్త వృషభ లగ్న శుభ ముహూర్తమున పార్వతి గంగాధర స్వామి కళ్యాణ మహోత్సవం అర్చకులు శ్రీనివాసుల శర్మ వారి బృందంతో అత్యంత వైభవంగా నిర్వహించారు, అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు, ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, దేవాలయం చైర్మన్ వాస శ్రీనివాసరావు,కందిబండ సత్యం,వాస దిలీప్, బాణాల లక్ష్మణాచార్యులు, కాసర్ల కోటయ్య, కొప్పుల జైపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

- హాజరైన గ్రామసర్పంచ్ చల్ల గురవయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 15**

మునగాల:బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవలాల్ మహారాజ్ 287 జయంతి సందర్భంగా భారకత్ గూడెం గ్రామసర్పంచ్ చల్ల గురవయ్య, ఉప్పసర్పంచ్ వేనేపల్లి శైలజ రమేష్, మరియు మాజీ సర్పంచ్ కోపుల్ల వీరమ్మ, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు గోదాటి వెంకటయ్య, 10 వార్డు మెంబర్ మొలుగూరి కవితా, నాగరాజు, లింగరాజు, పుల్లరెడ్డి, బానోత్ సురేష్, బాబు, కొర్ర మాలు, కొర్ర శ్రీనివాస్, నాగేశ్వరావు, ధర్మా, లింగయ్య, కోటయ్య, తదితరులు పాల్గొనారు.



## మతసామరస్య వేదికగా చిలుకూరు

- మత పెద్దల ఆధ్వర్యంలో మసీదు ప్రారంభం....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 15**

మునగాల:చిలుకూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మసీదును ముస్లిం, మైనారిటీ గ్రూపు చైర్మన్లు, మత పెద్దలు కలిసి ఆదివారం ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, దేవాలయం పక్కనే మసీదు నిర్మించుకోవడం, దానిని హిందూ,ముస్లింలు సోదరభావంతో కలిసి ప్రారంభించుకోవడం మత సామరస్యానికి అద్దం పడుతోందని వారు పేర్కొన్నారు.సమాజంలో శాంతి,సౌభాతృత్వం వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అందరూ కలిసిమెలిసి ఉండాలని, శాంతియుత వాతావరణంలో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.చిలుకూరు ప్రజలు చూపిన ఈ ఐక్యత ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీ గ్రూపు చైర్మన్లు అన్వర్ సుల్తాన్, ఆరిఫ్ సుల్తాన్, ముఫ్తీ హతహర్, మూలాన హమీద్, మౌలానా ఫరక్, మౌలానా అతహర్, జమైతుల్లా ఉల్లామ్ సూర్యాపేట డిస్టిక్ ప్రెసిడెంట్ మౌలానా అబ్దుల్ ఖాదిర్, మాదిన ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ మౌలానా అహ్మద్ నద్వి స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో హిందూ, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## నేడు కోదాడకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రాక

- ఎం.ఎస్.పి.జిల్లాఅధికారప్రతినిధి ఏపూరి రాజు మాదిగ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 15**

మునగాల:కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ లోని ఇటీవల లాకప్ డెత్ కేసులో మరణించిన కర్ల రాజేష్, తల్లి కర్ల లలితమ్మ ఇంటికి సోమవారం 10:00 గంటలకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ ఓ ప్రకటనలో తెలిపారు. కావున కోదాడ నియోజకవర్గంలోని ఉన్న ఆరు మండలాల ఎమ్మార్పీఎస్ ముఖ్యనాయకత్వం హాజరుకావాలని ఈసందర్భంగా ఏపూరి రాజు మాదిగ, కోరారు.



# వేములవాడలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

- ప్రభుత్వ ప్రతినిధిగా మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాల సమర్పణ...
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే - ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి.రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామి వారికి సతీసమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. మహా శివరాత్రి సందర్భంగా భీమేశ్వరాలయంలో స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయానికి విశిష్ట ప్రాధాన్యత ఉందన్నారు. గతంలో ఆలయ అభివృద్ధి కోసం పోరాటం చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆలయ అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. సుమారు రూ.150 కోట్ల వ్యయంతో 4 ఎకరాల విస్తీర్ణంలో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. లక్షలాది మంది భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆధునిక సదుపాయాలు కల్పిస్తూ దేవస్థానాన్ని మరింత విస్తరించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు పుష్కలంగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, మహా శివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయం మాత్రమే కాకుండా సమ్మక్క- సారలమ్మ ఆలయాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.అలాగే పారదర్శక ప్రజాపాలన, సంక్షేమ పథకాల అమలు ఎలాంటి అవరోధాలు లేకుండా కొనసాగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు ఇచ్చుట ఆలయ అధికారులు సిబ్బంది సూపరిడెంట్ పోలీసులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.









# అందె మోహన్ కే ఛాన్స్ వస్తుందా..!?

- సీనియర్ జూనియర్, కాంబినేషన్..! - ఎలా సమన్వయ పరచాలి..
- తర్జన భర్జన - వేడెక్కిన షాద్ నగర్ క్యాంపు రాజకీయాలు
- పార్టీ వర్గాల మొగ్గు యువ నాయకుడి వైపే..
- మౌనం వహించిన ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

**14/02/2026**

షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ పదవి విషయంలో అధికారికంగా ఇంకా పార్టీ వర్గాలు క్లారిటీ ఇవ్వలేదు.. పదవి ఎవరిని వరిస్తుందోనన్న సందేహం పార్టీ వర్గాలను ఉత్కంఠకు గురి చేస్తున్నాయి. వ్యవహారం అధిష్టానం చూసుకుంటుందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పడంతో ఎవరు అధిష్టానం ఏమిటా కథ అన్న విధానాలపై పార్టీ వర్గాలు మల్ల గుల్లాలు పడుతున్నాయి. గత రెండు రోజులుగా క్యాంపు రాజకీయం వేడెక్కినట్లు సమాచారం. స్థానిక రాజకీయాలతో బంధువులతో ఇతర వర్గాలతో ప్రస్తుతం కౌన్సిలర్లకు సంబంధాలు లేవు. గెలిచిన కౌన్సిలర్ల వద్ద ఫోన్లు కూడా లేకపోవడంతో ఏం జరుగుతుందో తెలియక అందరూ తలలు పట్టుకుంటున్నారు. పోవైపు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మన వైపు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి కాశీనాథ్ రెడ్డి తెలపండిన నేతలు ఈ అంశాన్ని ఎలా సద్దుమణిగాల చేయాలి ఎవరిని చైర్మన్ పీఠం ఎక్కించాలి ఎవరిని ఉద్దించాలి అన్న కోణంలో పెద్ద ఎత్తున తర్జనభజన జరుగుతున్నట్లు సమాచారం. అందె మోహన్ విషయంలో అతని సామాజిక వర్గాలు ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున నియోజకవర్గంలో హల్చల్ చేస్తున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో ముదిరాజులకు వచ్చిన మొదటి అవకాశం ఇదని, గతంలో అగ్గనూరు వంశానికి ఎన్నో అవకాశాలు ప్రజలు ఇచ్చారని పార్టీ ఇచ్చిందని అంటున్నారు. ఈ ఒక్కసారి ముదిరాజులను రాజకీయంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ అధిష్టానంలో బడా నేతలు సైతం అందేమోహన్ ప్రస్తావిస్తున్నట్లు సమాచారం. మున్సిపల్ పీఠంపై అగనూరు బస్వం, అందె మోహన్ సీనియర్ జూనియర్ కాంబినేషన్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవికి సెట్ అయ్యేలా కూడా చూస్తున్నట్లు సమాచారం. ఈసారి జనంపేట ఫరూక్ నగర్ కు తగిన ప్రాధాన్యత ఇచ్చే విధంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఫరూక్ నగర్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలు ఖర్చు కోటగా నిలిచింది. ఈ ప్రాంతానికి తగిన రాజకీయ గుర్తింపు ఇవ్వాలన్న ఆలోచన కూడా ఉన్నట్లు సమాచారం.

### అందె మోహన్ ఎందుకు..?

అందేమోహన్ సాదాసీదా నాయకుడు కానేకాడు.. ఎందుకంటే తన రాజకీయ జీవితంలో ఎమ్మెల్యే శంకర్ కు మొదటి నుండి నమ్మినబంటుగా పట్టణంలో తన కంటూ ఒక యువత విభాగాన్ని ఏర్పాటు చేసి శంకర్ ఈ స్థాయికి రావడంలో యువత పాత్ర కూడా ఉంది. ఇందులో అందె మోహన్ పాత్ర ఎనలేనిదని చెప్పవచ్చు. ఈనాడు అందమోహన్ పార్టీ పనుల కోసం డబ్బుల కోసం ఆశ పడలేదు అవసరమైతే తన ఆస్తులు అమ్ముకొని పార్టీకి ధార పోశాడు. ఒక్క షాద్ నగర్ నియోజకవర్గానికి అందేమోహన్ సేవలు సరిపోలేదు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖుల పర్యటనలు యువజన కాంగ్రెస్ విభాగాలకు సంబంధించిన పనులు ఎన్నో చక్కపెట్టాడు. రాష్ట్రస్థాయిలో అతను చేస్తున్న సేవలకు గట్టి గుర్తింపు వచ్చింది



రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యువత విభాగంలో పేరు తెచ్చుకున్నాడు. అంతెందుకు మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 28 వార్డుల్లో కేవలం అందమోహన్ వార్డుకు మాత్రమే మంత్రి దామోదర రాజనర్సింహ, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్థానిక నేతలు అందరూ ప్రచారం చేశారు. అందే మోహన్ పార్టీ కార్యక్రమాలకు తన వంతు ఆర్థిక సహకారం ఎల్లవేళలా అందించాడు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తనపై కేసులు ఇతర ఇబ్బందులు రాజకీయ ఒడిదుడుకులు ఎన్నో వచ్చాయి అయినా పార్టీ వీడకుండా శంకర్ వెంటనే ఉన్నాడు. తను మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిచి శంకర్ పాదాలపై అమాంతంగా పడి ఆశీస్సులు తీసుకున్నాడు. ఇమెయిల్ శంకర్ అంటే అందేమోహన్ కు రాజకీయంగా అంత గురి.ఈ సమయంలో నమ్ముకున్న శిష్యుడికి గురువు అండదండలు ఎల్లవేళలా ఉంటాయి అది జగమెరిగిన సత్యం ఈ నేపథ్యంలో అందే మోహన్ కు చైర్మన్ పదవి వరించే విధంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఒకవేళ అందేమోహన్ కు చైర్మన్ పదవి దక్కకపోతే పరిస్థితి నియోజకవర్గంలో యువత విషయంలో మరోలా ఉంటుందని పార్టీకి యువత మొత్తం దూరమయ్యే ప్రమాదం కూడా పొంచి ఉందని చెప్పక తప్పదు. చాలామంది అధిష్టానం నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. అందేమోహన్ కు అన్యాయం జరిగితే ఓవైపు ముదిరాజు బలమైన సామాజిక వర్గం మరోవైపు యువజన కాంగ్రెస్ తదితర యువత నుండి పార్టీకి ప్రమాదం తప్పదు..

# రాష్ట్ర ఎన్నికల కమిషనర్, ఐజీ, కలెక్టర్, ఎస్పీలకు బీఆర్ఎస్ ఫిర్యాదు

**తాండూరు, పిబ్రవరి 15 నీలగిరి వార్త:**

తాండూరు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ నాయకుల అధికార దుర్వినియోగం హద్దులు దాటుతున్నది. నామినేషన్ సమయంలోనూ, స్క్రుటినీ/ఉపసంహరణ సమయంలోనూ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను గుంపులు గుంపులుగా లోపలికి అనుమతించిన పోలీసులు మా బీఆర్ఎస్ అభ్యర్థుల విషయంలో మాత్రం వివక్ష చూపుతూ ఇద్దరి కంటే ఎక్కువ అనుమతించలేదు. ఇదేమని ప్రశ్నించిన పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజు గౌడ్ గారిపై దీచీూా 173, 176 సెక్షన్ల కింద కేసు పెట్టినారు. అధికార కాంగ్రెస్ నాయకుల జులుం, వారికి పోలీసు/ఎన్నికల అధికారుల వత్తాసు ఇక్కడితో ఆగలేదు. పోలింగ్ రోజు, అనగా, 11 ఫిబ్రవరి 2026న స్థానిక ఎమ్మెల్యే సోదరుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి వందలాది అనుచరులతో వార్డ్ నెంబర్ 23 పోలింగ్ కేంద్రంలోకి చొచ్చుకుపోవడానికి ప్రయత్నించారు, బీఆర్ఎస్ కు పడుతున్న ఓట్లు దొంగ ఓట్లు అని అసత్యారోపణలు చేస్తూ పోలీసు అధికారులను ప్రభావితం చేయబోయారు. అప్పుడు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి అక్కడికి చేరుకొని అడ్డుకున్నారు. ఆ ఓటర్లు అందరూ జెన్యూన్ కాబట్టి ఆర్వో, పీవో వారిని ఓటు వేయనిచ్చారు. వీటన్నిటికీ పరాకాష్టగా కౌంటింగ్ రోజున, అనగా, 13 ఫిబ్రవరి, 2026న ఇంకా 5 వార్డుల ఫలితాల లెక్కింపు జరుగుతూ ఉండగా, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తన అనుచరులతో గుంపుగా కౌంటింగ్ కేంద్రంలోకి చొచ్చుకుపోయారు. పోలీసులు మౌనంగా సహకరించారు. ఎమ్మెల్యే కాదు కదా, ప్రధాన మంత్రికి సైతం కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతి ఉండదు కదా? అభ్యర్థి, ఎలెక్షన్ ఏజెంట్లలో సైతం ఎవరో ఒకరినే అనుమతిస్తాం అని ఉదయం నుంచీ మా అభ్యర్థులను, ఏజెంట్లనూ ఇబ్బంది పెట్టిన పోలీసులు ఎమ్మెల్యేను, ఆయన అనుచరులను మాత్రం మందలుమందలుగా అనుమతించారు. జరుగుతున్న కౌంటింగ్ ను ప్రభావితం చేసి, 'మాల్ ప్రాక్టిస్' ద్వారా మా అభ్యర్థులను ఓడించడానికి కాంగ్రెస్ నాయకులు చేసిన దుర్మార్గాన్ని అడ్డుకోవడానికి రోహిత్ రెడ్డి కౌంటింగ్ కేంద్రం దగ్గరికి చేరుకున్నారు.ఎమ్మెల్యే సహా ఆయనతో ఉన్నవారిని యెట్లా అనుమతించారని, పేరు పేరునా ప్రస్తావిస్తూ వాళ్ళు అభ్యర్థులా? ఏజెంట్లా? అని రోహిత్ రెడ్డి పోలీసులను ప్రశ్నించిన అంశం మీడియాలో వచ్చిన వీడియోలు సాక్ష్యంగా ఉన్నాయి. పోలీసులు అధికార పార్టీకి లొంగిపోవడం, వారికి లేని హక్కులను


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు శ్రీశైల్ రెడ్డి

కల్పించడం, దానిపై మా నిరసనను మాత్రం చట్ట ఉల్లంఘన అనడం శోచనీయం.ఎమ్మెల్యే కౌంటింగ్ కేంద్రంలోకి పోవడాన్ని ప్రస్తావిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దారాసింగ్ మాట్లాడిన వీడియో కూడా పబ్లిక్ డొమైన్ లో ఉంది. వారి అక్రమ చొరబాటుకు, ఎన్నికల అధికారులను ప్రభావితం చేసే దుర్మార్గానికి ఆ వీడియో సాధికార ధృవీకరణ!మా నిరసనను పెద్ద నేరంగా చూపుతూ పైలట్ రోహిత్ రెడ్డి, పట్లోళ్ళ నర్సింహులు సహా మా నాయకులు మరొక ఏడుగురిపై తాండూరు పోలీసులు కేసు నమోదు చేశారు (ఖీ×= నెంబర్ 50/2026, 13-02-2026). మాపై దీచీూా 173, 176 లాంటి తీవ్రమైన సెక్షన్ లు ప్రయోగించారు. రాజ్యాంగాన్ని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించినవారికి రాచమర్యాదలు; వారి దుర్మార్గాన్ని ఎదిరించిన మాపై కేసులా? అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులకు వర్తించవా దీచీూా 173, 176, ూవఔఅశీఅ 144? ఇదెక్కడి న్యాయం? వీటన్నింటిపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ విచారణ చేయించాలి. అధికార పార్టీకి లొంగిపోయి, మాపై కుట్రలు చేస్తూ, కేసులు పెడుతున్న పోలీసులను కట్టడి చేయాలి. చట్టాలను ఉల్లంఘించిన పోలీసు అధికారులు, ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోవాలి. గౌరవ ఎన్నికల కమిషన్ జోక్యం కలుగజేసుకోవాలి. మా హక్కులను కాపాడాలి. వెంటనే మాపై పెట్టిన అన్యాయమైన కేసును తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ ఎలక్షన్స్ ఇంచార్జి పంజుగుల శ్రీశైల్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజు గౌడ్ సవినయ విజ్ఞప్తి చేశారు.

## మహాశివరాత్రి పర్వదినం సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ గ్రామం,సుభాష్ నగర్,ఎం.ఎన్.రెడ్డి నగర్,అంగడి పెట్,ఫాక్స్ సాగర్ కట్ట(సుభాష్ నగర్),సూరారం మరియు గాజులరామారం(ఇంద్రా నగర్ ఏ బ్లాక్),లెనిన్ నగర్,దేవేందర్ నగర్) లలో పరమశివుడి ఆలయాలకి విచ్చేసి పరమ శివుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ పరమశివుని కరుణ కటాక్షాలు ఎల్లవేళలా అందరిపై ఉండాలని పరమేశ్వరుడిని కోరుకున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,నీరుడు శ్రీనివాస్ ముదిరాజ్,సందీప్ గౌడ్,నాగదీప్ గౌడ్,అర్జున్ ముదిరాజ్,సురేష్ గౌడ్,పాపయ్య దొర,నాగరాజు,వర్మ,శ్రవణ్,శివ,ఈశ్వర్,చిన్న, హేమంత్, రోహిత్, ప్రణీత్, వరుణ్,అభిషేక్,నిఖిల్,సంపత్,జితేందర్,అమృతేష్ తదితరులు పాల్గొన్నారు.





## 8వ వార్డు అభ్యర్థి కోడెల లలిత గణేష్ యాదవ్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 నీలగిరి వార్త:**

కల్వకుర్తి మున్సిపాలిటీ 8వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన కోడెల లలిత గణేష్ యాదవ్ ఎమ్మెల్యే గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ యాదవ్, వెల్దండ సర్పంచ్ మట్ట వెంకటయ్య గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీ పాల్గొన్నారు



## సేవలాల్ మహారాజ్ ఆశీస్సులతో షాద్ నగర్ నియోజకవర్గం సుఖ సంతోషాలతో ఉండాలి

### - బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**నీలగిరి వార్తా ప్రతినిధి షాద్ నగర్**

సేవలాల్ మహారాజ్ ఆశీస్సులతో షాద్ నగర్ నియోజకవర్గం చల్లగా ఉండాలని బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ రోజు సేవలాల్ జయంతి సందర్భంగా ఫరూఖ్ నగర్ మండలం అన్నారం గుండ్యా నాయక్ తాండాలో సేవాలాల్ గుడి నిర్మాణానికి వినోద్ నాయక్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై భూమి పూజ నిర్వహించడం జరిగింది. సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో షాద్ నగర్ నియోజకవర్గం చల్లగా సుఖ సంతోషాలతో ఉండాలని విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, వంశీకృష్ణ, మహేందర్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, అనిల్ కుమార్ గౌడ్, సురేష్ నాయక్, దినేష్ రెడ్డి, శివ శంకర్, బొక్క కృష్ణ తదితరులు పాల్గొన్నారు..



## పలు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలలో పాల్గొన్న అట్టేపల్లి రామప్రభు

**మియాపూర్ నీలగిరి వార్త**



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ సామాజిక నాయకుడు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ప్రత్యేక ధార్మిక, కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు భక్తిశ్రద్ధలతో అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. జనప్రియా, మియాపూర్ లలోని శివాలయం, ధర్మపురి దేవాలయం లో భక్తులకి వాటర్ బాటిల్ లను అందజేయడం జరిగింది .ఎం.ఎ.నగర్ శివాలయంలో జరిగిన అభిషేక కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎం.ఎ.నగర్‌లో నిర్వహించిన సేవాలాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు ఏ.ఆర్.పి టీమ్ సభ్యులు హాజరై భక్తి భావంతో పాల్గొన్నారు.మహాశివరాత్రి సందర్భంగా శివుని ఆశీస్సులతో సమాజం శాంతి, సౌభ్రాతృత్వం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.



## ఘనంగా జిల్లాస్థాయి సీఎం కప్ టేబుల్ టెన్నిస్ పోటీలు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-15 నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జిల్లాస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి ఆరెపల్లి రాజయ్య, పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ సుల్తానాబాద్ మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ ప్రణయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, టేబుల్ టెన్నిస్ క్రీడల వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుందన్నారు.గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా ఈ పోటీలు యువతలో ఉత్సాహాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ, ఇక్బాల్, అబ్దుల్ రజాక్,విద్యార్థులు పాల్గొన్నారు..






## అంగరంగ వైభవంగా శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి కల్యాణం

**నీలగిరి వార్త:రుద్రంగి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని అటవీప్రాంతంలో వెలసిన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారి కల్యాణం వేద పండితుల మంత్రోత్సరాణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయ కమిటీ చైర్మన్ పల్లికొండ రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేశారు.శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారి కల్యాణన్నీ ప్రతి ఏటా మహా శివరాత్రి రోజున ఘనంగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు.మరుసటి రోజున స్వామి వారి జాతర అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించడాం జరుగుతుందని అన్నారు.రేపు జరగబోయే జాతర అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆ మహాశివుడి ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో,మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి,ఆలయ వైస్ ఛైర్మన్ పుట్కపు మహేష్,ప్రధాన కార్యదర్శి సుర యాదయ్య, భక్తులు పాల్గొన్నారు....





## మహాశివరాత్రి ప్రత్యేక పూజ లో పాల్గొన్న జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

మహాశివరాత్రి శుభ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు 3 వ ఫేస్ లోని శ్రీ మద్విరాట్ విశ్వబ్రమేంద్ర విశ్వకర్మ విశ్వేశ్వర దేవాలయం చైర్మన్ పి.నాగేశ్వర్ రావు , పాండురంగ చారి, ఎన్.వి ఫణి బాబుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.ఈ శివరాత్రి పర్వదిన పూజా కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్ ,బండిరెడ్డి గోపి, తదితరులు పాల్గొన్నారు.



# బిమల్కాజిగిరి ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

మల్కాజిగిరి నీలగిరి వార్త

మహా శివరాత్రి పర్వదిన శుభ సందర్భంగా మల్కాజిగిరి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈటెల రాజేందర్ ఆపరమేశ్వరుని దివ్య ఆశీస్సులు, కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. భక్తి, నిష్ఠ, ధర్మపాలనతో జీవిస్తూ సమాజంలో సౌభ్రాతృత్వం, శాంతి, సౌఖ్యాలు విరాజిల్లాలని ఆకాంక్షించారు. మహాదేవుని ఆశీస్సులతో మల్కాజిగిరి అభివృద్ధి పథంలో మరింత పురోగమించాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో కళకళలాడాలని ఆకాంక్షించారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు శివాలయాలను దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

శివరాత్రి పర్వదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పలు ఆలయ కమిటీల ఆహ్వానం మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు శివాలయాలను దర్శించుకుని ఆ పరమశివుడికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ పరమశివుడి అనుగ్రహంతో ప్రజల అందరి జీవితంలో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో చీకటిని పారదోలి అందరి జీవితాల్లో కాంతులను నింపాలని ఆకాంక్షించారు.మరోసారి నియోజకవర్గ ప్రజలందరికీ శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ పరిసరాలు భక్తుల శివనామ స్మరణతో మార్మోగుతూ శోభామయం సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...






## అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్ రాజు తన కుటుంబ సభ్యులతో శివయ్య దర్శనం

మల్కాజిగిరి నీలగిరి వార్త

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా నేరేడుమెట్ ప్రధాన రోడుమిద ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం లోమల్కాజిగిరి కోర్టు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్ రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి స్వామివారికి ప్రత్యేకమైన అభిషేకాలు ,అమ్మవారి అర్చనలు నిర్వహించారు . జడ్జి రాక సందర్భంగా ఆలయం వద్ద నేరేడ్మెట్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు జడ్జికి ఆశీర్వచనం ప్రసాదలను అందజేశారు.



# శ్రీ సేవాలాల్ జయంతి, మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న మియాపూర్ కాంగ్రెస్ నాయకులు





మియాపూర్ నీలగిరి వార్త

ఆదివారం రోజున బంజారా ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి మహోత్సవాల సందర్భంగా మియాపూర్ ఎం ఏ నగర్ సేవాలాల్ అసోసియేషన్ మియాపూర్, నడిగడ్డ తండా సేవాలాల్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు నిర్వహించిన కార్యక్రమాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ తమ బృందంతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ సేవా తత్వం, సమానత్వ భావన, సామాజిక న్యాయం పట్ల ఆయన చూపిన మార్గాన్ని స్మరించుకుంటూ, సమాజ అభ్యున్నతి దిశగా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలకు ఆహ్వానించి గౌరవించిన సేవాలాల్ అసోసియేషన్ ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే పవిత్రమైన మహాశివరాత్రి సందర్భంగా మియాపూర్, జేపీ నగర్ ల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేశ్వరుడు పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. మహా శివరాత్రి ఆధ్యాత్మిక చైతన్యానికి, నియమ నిష్ఠలకు, ధార్మిక విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, సమాజంలో ఐక్యత, సౌహార్దత, సేవాభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నాయకులు వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, రవి కుమార్, రవీందర్ రెడ్డి, వంశీ, ప్రవీణ్, సాయి నిఖిల్, రత్నాచారి, నాగ సాయి, లాలయ్య ,తదితర నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సేలవు దినంగా ప్రకటించాలి





పూలమాల వేస్తున్న విట్టల్ నాయక్

- సేవాలాల్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి.
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్.

తాండూరు,పిబ్రవరి 15 నీలగిరి వార్త:

సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సేలవు దినంగా ప్రకటించాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ అన్నారు. బంజారుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ 278వ జయంతి సందర్భంగా ఆదివారం తాండూరు పట్టణం బాలాజీ నర్సింగ్ హోం సమీపంలో ని సేవలాల్ మహారాజ్ విగ్రహనికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ తదితరులు కలిసి పూలమాలలు వెసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. సంతు సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని పేర్కొన్నారు. గిరి పుత్రులు సేవాలాల్ మహారాజును ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ప్రతిరోజూ ఆధ్యాత్మిక తతో ముందుకు సాగాలన్నారు. అనంతరం హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ సురేష్ నాయక్ ,మాజీ కోఆప్షన్ నెంబర్ వెంకట్ రామునాయక్, బషీర్ బషర్ మియతండా మాజీ సర్ పంచ్ మిత్రునాయక్ ,చరణ్ సింగ్ ,అనీల్ రాథోడ్ , గోపాల్ ,రవి ,అనార్ సింగ్ , శంకర్ ,దీపక్ రాథోడ్ ,ప్రకాష్ , చందర్ ,విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా పూరీ లో ముందస్తుగా చిర్రా రవీందర్ యాదవ్ ప్రత్యేక పూజలు

- కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని ప్రార్థన..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

దేశంలోనే అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాలలో ఒకటైన పూరీ జగన్నాధుడి ఆలయాన్ని తెలంగాణ ఉద్యమకారుడు, శేరిలింగంపల్లి భారాస పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. పూరీ శ్రీ జగన్నాథ స్వామిని దర్శించుకుని, ముక్కోటి పర్వదినాన ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ జాతి పితగా గౌరవించే మా ఆరాధ్య నాయకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి పూరీ శ్రీ జగన్నాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించానని తెలిపారు. ఒడిశాలోని పూరీ ఆలయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా ముందస్తుగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారాస అధినేత కేసీఆర్ కు ఎల్లప్పుడూ సంపూర్ణ ఆరోగ్యం, సమృద్ధి, ఆనందం, శ్రేయస్సు కలగాలని హృదయపూర్వకంగా ప్రార్థించాను అని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వచ్చి, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజల ఆశయాలను సాకారం చేయాలని ఆ శ్రీ జగన్నాథ స్వామిని వేడుకున్నాను అని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కష్టాలను పారద్రోలాలని, సుఖ సంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లుగా స్పష్టం చేశారు. రానున్న అన్ని ఎన్నికల్లో భారాస సంపూర్ణ మెజార్టీతో విజయం సాధించాలని ప్రార్థించారు. కేసీఆర్ నాయకత్వంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అన్ని డివిజన్ లల్లో గులాబీ జెండాను ఎగరవేయనున్నట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటి నుంచే సరైన కార్యాచరణతో శేరిలింగంపల్లిలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకలలో పాల్గొన్న

- బీ ఆర్ ఎస్ నాయకులు..

మాదాపూర్ నీలగిరి వార్త :

బంజారా ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి మహోత్సవాల సందర్భంగా మాదాపూర్ లో నీ చందానాయక్ తండా లో లాలూ నాయక్ ఆధ్వర్యంలో ఆహ్వానం మేరకు నిర్వహించిన కార్యక్రమాల లో బీ ఆర్ ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొన్ని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ సేవా తత్వం, సమానత్వ భావన, సామాజిక న్యాయం పట్ల ఆయన చూపిన మార్గాన్ని స్మరించుకుంటూ, సమాజ అభ్యున్నతి దిశగా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో ఆహ్వానించి గౌరవించిన సేవాలాల్ అసోసియేషన్ ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో తాండవాసులు భక్తులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భిక్షపతి నగర్ శివాలయం లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీస్ పెట్ పరిధిలోని భిక్షపతి నగర్ శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తి ప్రముఖులు బుజ్జన్న , నర్సింగ్ మరియు బస్తి వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివుని కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.



# బంజార జాతిని సన్మార్గంలో నడిపిన మహనీయుడు సేవా లాల్ మహారాజ్

- లంబాడీలకు హిందూధర్మం గురించి చెప్పిన గొప్ప మహనీయుడు సేవాలాల్ మహారాజ్
- ప్రత్యేక పూజలు, భోగ్ బండార్ నిర్వహించిన బంజార నాయకులు
- జిల్లా కేంద్రంలోని బంజార భవన్ లో ఘనంగా సేవాల్ లాల్ మహరాజ్ జయంతి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

బంజార జాతిని ఐక్యం చేసి సన్మార్గంలో నడిపిన మహనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని గిరిజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ మంగ్తా నాయక్, సంత్ శ్రీ సేవాల్ లాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ లానావత్ పాండు నాయక్ లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బంజార్ భవన్ లో కో-కన్వీనర్ గుగులోతు నాగు నాయక్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. నాడు సంచార జీవనం కొనసాగిస్తున్న లంబాడీలను గిరిజనుల ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహారాజ్ హింస, మద్యపానం, ధూమపానం వంటి వాటిని వీడి ప్రతీ ఒక్కరికి హింధూధర్మం గురించి చెప్పి వారిని చైతన్యం చేశారని చెప్పారు. బ్రిటిష్, ముస్లిం పాలకులు నాడు లంబాడీలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న తరుణంలో వారికి వ్యతిరేకంగా ఆయన ఎన్నో ఉద్యమాలను నిర్వహించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించ సెలవుదినంగా ప్రకటించినట్లు గుర్తు చేశారు. పాలకులు లంబాడీలను విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలతో పాటు ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని వారు కోరారు. ఇప్పటికైన లంబాడీలు ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించు కునేందుకు ముందుకు సాగాలన్నారు. లంబాడీల సహకారంతో జిల్లా కేంద్రంలో నిర్మాణం చేపట్టిన ఈ బంజార భవన్ పూర్తి నిర్మాణాన్ని ముందుకు సాగించేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అంతకు ముందు సేవాలాల్ మహరాజ్ భోగ్ బండార్ కు ప్రత్యేక నైవేద్యం వండి స్వామివారికి సమర్పించి లంబాడీలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాలు నాయక్, డిప్యూటి తహసీల్దార్ ఎల్ లావణ్య, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, కౌన్సిలర్లు, రాజకీయ పార్టీల నాయకులు, బంజార ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నాయకులు, వివిధ తండాల నుండి వచ్చిన బంజారలు తదితరులు పాల్గొన్నారు.





# సూర్యాపేట జిల్లాకు ధర్మ బిక్షం పేరు పెట్టాలి

- హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఆయన కాస్య విగ్రహం ఏర్పాటు చేయాలి- సిపిఐ జిల్లా కార్యదర్శి విజయవాడ వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట తొలి శాసనసభ్యుడిగా స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధులు మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం పేరుని సూర్యాపేట జిల్లాకు నామకరణం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ధర్మభిక్షం భవనంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన 104వ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో తొలి హాస్టల్ నిర్మించి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి చైతన్యవంతులను చేసి అనేక రంగాలలో తీర్చిదిద్దిన మహా నాయకుడు ధర్మభిక్షం అని అన్నారు. దళిత పీడిత బడుగు బలహీన వర్గాల హక్కులను సాధించే విధంగా పోరాడిన ప్రజల నాయకుడు బొమ్మగాని ధర్మ బిక్షం అని కీర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి జయంతిని, వర్ధంతిని ప్రభుత్వమే నిర్వహించి, హైదరాబాద్ ట్యాంకు బండి పై కాస్య విగ్రహం ఏర్పాటు చేయాలని, మహా నాయకుని జీవిత చరిత్రను ముందు తరానికి తెలిసే విధంగా పాఠ్య పుస్తకాలలో వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ధర్మభిక్షం ఆశయాలను ముందు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, దోరేపల్లి శంకర్, సీనియర్ జర్నలిస్ట్ దేగల జనార్ధన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవేందర్ కుమార్, మాజీ కౌన్సిలర్ అనంతల మల్లేశ్వరి, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, సీనియర్ అడ్వకేట్ తలమల్ల హస్సేన్, శాంతి సంఘం జిల్లా అధ్యక్షులు తొగటి మురళి, గుగులోతు రాజారాం, యూత్ నాయకులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, మహిళ నాయకురాలు దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, రిక్షా యూనియన్ నాయకులు పెన్డ్రా కృష్ణ వాడపల్లి వెంకన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండ పురపాలక పీఠంపై 'పున్న శైలజ'.. నేడే ప్రమాణస్వీకారం



- ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీస్సులతో చైర్మన్‌గా బాధ్యతల స్వీకారం.- 13 మంది కౌన్సిలర్ల మద్దతుతో మున్సిపల్ పగ్గాలు చేపట్టనున్న శైలజ.- తన భర్త 2001- 06 వరకు సర్పంచి- తాను నేడు మున్సిపల్ చైర్మన్
- అభివృద్ధే లక్ష్యంగా బాధ్యతలు స్వీకరించనున్న పున్న శైలజ- సామాజిక చైతన్య సారథి.. ఇక పురపాలక సారథి!
- మహిళా శక్తికి పట్టం.. దేవరకొండ మున్సిపల్ చైర్మన్‌గా శైలజ.- బాలికల విద్య కోసం పరితపించే నేత.. ఇప్పుడు దేవరకొండ మున్సిపల్ బాస్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా పున్న శైలజ వెంకటేశ్వర్లు నేడు పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆశీస్సులతో, 13 మంది కౌన్సిలర్ల సంపూర్ణ మద్దతుతో ఆమె ఈ పదవిని అధిష్టించబోతున్నారు. పట్టణ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తా నని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు.

**నేడు మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు**

సామాజిక సేవలో అగ్రగామి తోపాటు సామాజిక సేవా రంగంలో శైలజ తనదైన ముద్ర వేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర చార్టెడ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిం చారు. ఆడపిల్లలపై వివక్షను విడనాడాలని, బాలికల విద్య ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించారు. మహిళల్లో సామాజిక చైతన్యం నింపేందుకు పలు సదస్సులు ఏర్పాటు చేశారు. గ్రంథాలయాల వేదికగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేస్తూ వారిలో చదువుపై ఆసక్తిని పెంచారు. సమాజంలో వేళ్లూనుకున్న మూఢనమ్మకాలు భ్రూణ హత్యలకు వ్యతిరేకంగా ఆమె నిరంతరం పోరాటం సాగిస్తున్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ దిశానిర్దేశంలో పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని శైలజ ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలిరానున్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఆమె పేర్కొన్నారు.

# చింతకుంట్ల శివాలయంలో శివాభిషేకాలు

- శివ నామస్మరణతో మారుమోగిన దేవాలయం
- అభిషేకాలు నిర్వహించిన చింతకుంట్ల దూదిపాల కుటుంబ సభ్యులు

**దేవరకొండ నీలగిరి వార్త**

శివ శివ శంభో శంకర నామస్మరణతో మహాశివరాత్రి వేడుకలను గ్రామ గ్రామాన భక్తులు దేవాలయాలు సందర్శించి శివనామ స్మరణ చేస్తూ శివలింగాలకు అభిషేకాలను నిర్వహించి మహాశివరాత్రి ఉపవాస దీక్షలతో పండగను జరుపుకున్నారు. మహాశివరాత్రి పరమశివుని ముక్తి పొందేందుకు తెల్లవారుజాము నుండి శివాలయాలలో భక్తులు పోటెత్తారు .చింతకుంట్ల గ్రామానికి చెందిన దూదిపాల వంశ కుటుంబీకులు ఆదివారం చింతకుంట్లలోని శివాలయంలో తెల్లవారుజామున స్వామివారికి వేద బ్రాహ్మణులచే పుష్పార్చన, అర్చనలతోపాటు పంచామృత పాలాభిషేకాలు జలాభిషేకాలను నిర్వహించారు. మహాశివరాత్రి శివుడికి అభిషేకాలు నిర్వహించడం ద్వారా సకల సంపదలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ధనధాన్యాలు పాడిపంటలు విద్యా ఉద్యోగ ఫలాలు పొందుతారని ఆ పరమేశ్వరుని యొక్క కటాక్షం గ్రామ ప్రజలందరిపై ఉండాలని కోరారు. శివనామాస్మరణతో భక్తులు సందర్శించారు భక్తులకు పరమశివుడు దర్శనమిచ్చింది.



# రామ్ రామ్ బంజారా సేవ సంఘ్

- ఆధ్వర్యంలో 287 సేవాలాల్ మహారాజ్ జయంతి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ లోని సేవాలాల్ ఆలయంలో సేవాలాల్ కి ఇష్టం ఐన భోగ్ బండర్ కార్యక్రమాన్ని ఘనంగా ఆదివారం నిర్వహించారు .రామ్ రామ్ బంజారా సేవ సంఘ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మత మార్పిడికి వ్యతిరేకంగా, అహింస మార్గంలో గిరిజన, బంజారాలను ఎక్కతాటిపై నడిపించి, గో ప్రేమికుడిగా, జగదాంబ అమ్మ ప్రియా శిశుడు ఐన సేవాలాల్ మహారాజ్ జన్మోత్సవ సందర్భంగా ప్రభుత్వం ఫిబ్రవరి 15 ను సెలవు దీనంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ.. దేవరకొండ నియోజకవర్గ గిరిజన, లంబాడా, ప్రజలందరికి మరొకసారి శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రామ్ రామ్ బంజారా సేవ సంఘ్ కార్యకరిని, కమిటీ సభ్యులు,గిరిజన కుల పెద్దలు, దేవరకొండ పరిసర ప్రాంత గిరిజన నాయకులు, యువకులు అధికా సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమన్ని విజయవంతం చేసారు..



# మల్లికార్జున స్వామి దేవాలయంలో అభిషేకం చేసిన రాము చౌహన్

**దేవరకొండ నీలగిరి వార్త**

మహాశివరాత్రి పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని నందీశ్వర్ నగర్ లో గల శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో దేవరకొండ పట్టణ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ . రాము చౌహన్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి శివలింగ అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య ,ప్రధాన కార్యదర్శి శీల వెంకన్న ,కోశాధికారి సముద్రాల నరహరి , లు రాము చౌహాన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి అందరి కుటుంబాలలో ఆనందాలు నింపాలని అన్నారు.



# ఖిల్లా దుర్గం కు వచ్చే భక్తులకు అన్నదానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఖిల్లా దుర్గం లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఖిల్లా దుర్గాన్ని సందర్శించే భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు. దేవరకొండ పట్టణానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు అంత కలసి గత ఏడు సంవత్సరాలుగ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా దేవరకొండ ఖిల్లా దుర్గం పై ప్రతి ఏట నిర్వహించే జాతరకు వచ్చే భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



# ఉమామహేశ్వర స్వామి దేవాలయం మఠం బండలో శివపార్వతుల కళ్యాణం

**దేవరకొండ నీలగిరి వార్త**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఆదిత్య నగర్ ఘాజీ నగర్ రోడ్లో గల శ్రీ శ్రీ శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం మఠం బండ ఆదివారం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది అశేషంగా హాజరైన హాజరు కాగా భక్తులచే కళ్యాణం నిర్వహించారు. అత్యంత పురాతనమైన దేవాలయం నేడు నిర్మాణం జరుగుతుందని దేవరకొండ లోని కొండలపై వెలసిన దేవాలయాలలో ఉమామహేశ్వర స్వామి దేవాలయం ఒకటని తెలిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కడారి అంజయ్య యాదవ్,ఆలయ కమిటీ అధ్యక్షుడు సమడం జయరాములు, ప్రధాన కార్యదర్శి పందిరి వెంకన్న, కోశాధికారి ముసిని వేణు, కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కల్వకుర్తి మున్సిపల్ ఇండిపెండెంట్ అభ్యర్థి ఎమ్మెల్యే చైర్మన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కల్వకుర్తి ఫిబ్రవరి 15 నీలగిరి వార్త**

కల్వకుర్తి మున్సిపాలిటీ 8వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన కోడెల లలిత గణేష్ యాదవ్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ యాదవ్, వెల్దండ సర్పంచ్ మట్ట వెంకటయ్య గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీ పాల్గొన్నారు

# వెల్దండ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి

**ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**కల్వకుర్తి ఫిబ్రవరి 15 నీలగిరి వార్త**

వెల్దండ మండలం ఈ సందర్భంగా మండలం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలు, కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తాయి. వేడుకల్లో ముఖ్య అతిథిగా గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన బోగ్ బందర్ కార్యక్రమంలో పాల్గొని, సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సేవ, సత్యం, సమానత్వం ,అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు యువకులు మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తిశ్రద్ధల నడుమ జరిగిన ఈ జయంతి ఉత్సవాలు వెల్దండా మండలంలో విశేషంగా నిలిచాయి.



# శివ నామస్మరణంతో మారుమోగిన గ్రామాలు





**నెక్కొండ 15 ఫిబ్రవరి నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పలు గ్రామాలలో కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయాలలో మహాశివరాత్రి సందర్భంగా భక్తుల శివ నామస్మరణముతో మారుమోగాయి. ఆలయాలన్నీ పవిత్ర తీర్థక్షేత్రాలుగా విరసిల్లాయి. తెల్లవారుజామున 5 గంటల నుంచే భక్తులు హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమశ్శివాయ అనే నినాదాలతో భక్తులు పూజా కార్యక్రమాలు ప్రారంభించి అర్ధరాత్రి వరకు కొనసాగించారు. మండలంలోని పనికర, చిన్నకోర్పోల్ గ్రామంలో ఉన్న కాకతీయుల నిర్మాణ శైలిని ప్రతిబింబించే పురాతన శివాలయం భక్తులు స్వయంగా పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అలాగే పనికర, చంద్రుగొండ, గొల్లపల్లి గ్రామాల మధ్య వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం లో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గొల్లపల్లి యాదవులు సంప్రదాయ బద్ధంగా పెద్ద పట్నం వేయడం విశేషంగా నిలిచింది. నాగారం, పెద్దకోర్పోల్, దీక్షకుంట, చంద్రుగొండ, అప్పలరావుపేట, గ్రామాల పురాతన శివాలయాలు భక్తులతో కళకళలాడాయి. మండల కేంద్రంలో ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన రామలింగేశ్వర ఆలయంలో ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలు భక్తి భావంతో నిర్వహించారు. అలాగే నెక్కొండ పట్టణంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో (బొడ్రాయి ప్రాంతం) ఆలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. శివనామ స్మరణతో గ్రామాలు మారుమ్రోగగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. మహాశివరాత్రి వేళ నెక్కొండ మండల వ్యాప్తంగా అంతా శివమయం అయ్యింది.

# శ్రీ నాగేంద్ర స్వామి, కాశీ విశ్వేశ్వర స్వాములను దర్శించుకున్న టీఎన్జీవోస్ నాయకులు

**నెక్కొండ 15 ఫిబ్రవరి నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్దకోర్పోల్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ నాగేంద్ర స్వామి, కాశీ విశ్వేశ్వర స్వాములను ఆలయ నిర్మాణ ధాత రామానుజం జగదీశ్వర్ ఆధ్వర్యంలో టియన్జీఓస్ వరంగల్ జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, కోశాధికారి పాలకుర్తి సదానందం, సిటీ యూనిట్ అధ్యక్షులు శంకేషి రాజేశ్, ఉపాధ్యక్షులు రజినీకాంత్ వారు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. స్వామి వారి అనుగ్రహం తో గ్రామ ప్రజలు, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడి, పంట సమృద్ధిగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బిక్షమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, పోరండ్ల రామచందర్, గంట అజయ్, బోడుపెల్లి, యాదగిరి, అంబాల రామ్ గోపాల్, నర్సింగోజు వెంకటేశ్వర్లు, అరవింద్, నాగకౌషిక్, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# చిన్మయ మిషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా రుద్రాభిషేకము

**కరీంనగర్ లీగల్ నీలగిరి వార్త**

కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో పవిత్రమైన రుద్ర హోమము , రుద్రాభిషేకము, రాత్రి శివ కళ్యాణము, లింగోద్భవ హారతి ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో 108 హిందూ దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ అక్షయ చైతన్య ఆధ్వర్యంలో శాస్త్రోక్త విధానాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ అక్షయ చైతన్య మాట్లాడుతూ, చిన్మయ మిషన్ స్థాపనకు 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా అమృత ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్క హిందువు కనీసం ఐదు భగవద్గీత శ్లోకాలు చదవాలనే ఉద్దేశంతో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో గీతా పంచామృతం అనే పుస్తకాన్ని అందరికీ ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు పాల్గొన్న భక్తులందరికీ కూడా ఈ పుస్తకాన్ని ఉచితంగా అందజేయడం జరిగింది. అమృత రథయాత్ర ఒక సంవత్సరం పాటు దేశమంతా పర్యటిస్తూ, వచ్చే మే 29న కరీంనగర్‌కు రానుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిన్మయ మిషన్ ప్రధాన కార్యదర్శి గజవాడ శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు నలుమాసు సుదర్శన్, సంయుక్త కార్యదర్శి రాచకొండ రజనీకాంత్ , కార్యవర్గ సభ్యులు గరిపెల్లి చంద్రం, కోశాధికారి అంచురి అరుణ, గజవాడ శ్రీదేవి, మహిపాల్ , వైకుంఠం, అరబిందమ్మ , తోడుపునూరి తిరుపతి ,మంజుల, మునీందర్, మహేష్ గౌరవాధ్యక్షులు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# సాయి ఆశ్రమానికి చేయూత

**జమ్మికుంట: ఫిబ్రవరి 15, నీలగిరి వార్త**

పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన బండ వెన్నెల, విష్ణువర్ధన్ రెడ్డి గార్ల కుమారుడు బండ విహాన్ మూడవ జన్మదినోత్సవాన్ని, శివరాత్రి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని, మారుతి నగర్ లో గల సాయి ఆశ్రమానికి 10000 రూపాయల విలువగల రెండు వాల్ ఫ్యాన్లు, 40 మగ్గులు, రెండు కూలింగ్ మినరల్ వాటర్ క్యాన్లు,రెండు వాటర్ పైప్, రెండు టార్చ్ లైట్లు. 25 కిలోల శ్రీ బియ్యం వితరణ చేయడం జరిగింది. ఈ యొక్క సహకారం జమ్మికుంట పట్టణానికి చెందిన అమీ గోజు ఫ్రెండ్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జరిగింది . ఇలాంటి సహకారం అందించిన అమి గోజు ఫ్రెండ్స్ క్లబ్ జమ్మికుంట వారి మిత్ర బృందానికి, బండ వెన్నెల విష్ణువర్ధన్ రెడ్డి గార్లకు మా మానసిక దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ సూత్రపు బుచ్చి రాములు గారు తెలిపారు




# కబ్జా చేయలేము డబ్బులిచ్చి కొన్నాం ఆధారాలు చూపిస్తూ చావే శరణ్యం అంటున్న బాధితులు

**కోర్టు అనుమతులతోనే ఇంటి నిర్మాణం చేపట్టం**

**నీలగిరి వార్త**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో నిన్నటి రోజున గ్రామ పంచాయతీ స్థలం కబ్జా చేసి ఇంటి నిర్మణం చేపడుతున్నారని అఖిల పక్ష నాయకులు ఆరోపించగా దానికి ఈరోజు అట్టి గృహ నిర్మాణ బాధితుడు గడ్డం శంకర్ మరియు అతని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ. కబ్జా చేసి ఇల్లు కడుతున్నామని కొందరు ఆరోపిస్తున్నారని తను కబ్జా చేయలేదని డబ్బులిచ్చి అట్టి స్థలాన్ని హీరోజి అనే వ్యక్తి దగ్గర కొనుగోలు చేసానని ఆధారాలు చూపిస్తూ కాన్నిటిపర్యంతం అయ్యాడు. తను భూమి కొనుగోలు చేసే సమయంలో అన్ని పేపర్లు చూశానని అట్టి స్థలానికి సంబంధించిన పహానిలు 1960 నుండే హీరోజి తల్లి పేరుపై ఉన్నాయని అందుకే డబ్బులిచ్చి కొనుగోలు చేసానని కబ్జా చేయలేదని అన్నారు. తన జీవితంలో కష్టపడి సంపాదించినా పైసలన్ని ఇంటి నిర్మాణంపై పెట్టనని ఆవేదన వ్యక్తం చేశాడు. తన పేరుపై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉందని అలాగే కోర్టు ఇచ్చిన తీర్పు నోటీసుల మేరకే ఇంటి పర్మిషన్ వచ్చిందని ఇవన్నీ తెలియకుండా కొందరు వారి స్వలాభం కొసం తన ఇంటి నిర్మాణం జరగకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. ఇంటి స్థలానికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయని తను ఎటువంటి కబ్జా చేయలేదని డబ్బులిచ్చి కొన్నామని అన్నారు. తనకు ఏ పార్టీతో సంబంధం లేదని అనవసరంగా పార్టీలను మధ్యలోకి లాగి తన ఇంటి నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఇంటి నిర్మాణన్నీ అడ్డుకోవాలని చూస్తే తనకు చావే శరణ్యం అని ఆవేదన వ్యక్తం చేశారు.



# మహా శివరాత్రి పండుగ సందర్బంగా పలు శివాలయాల్లో సేవలు

**భక్తులకు మజ్జిగ పంపిణి చేసిన దోసపాటి బ్రదర్స్**

**మణుగూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

**నీలగిరి వార్త , ఫిబ్రవరి 15, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం గుట్టమల్లారంలో వెంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర ఆలయంలో మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఆదివారం మణుగూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిన కార్యక్రమం,దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్లు దోసపాటి నాగేశ్వరరావు, దోసపాటి పిచ్చేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు..మహా శివరాత్రి సందర్బంగా శివ పార్వతుల కళ్యానానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.. అత్యంత వైభవంగా నిర్వహించే మహా శివరాత్రి పార్వదినాన రాత్రి శివ పార్వతుల కళ్యాణం జరుగుతుందని స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచేయుచున్న సందర్బంగా భక్తుల సౌకర్యార్థం మజ్జిగ ఏర్పాటు చేసారు.. ఈ కార్యక్రమంలో న్యాయవాది గురు కృష్ణ, మచ్చా వెంకటేశ్వర్లు, నరసింహారావు, రమేష్, సంక శ్రీనివాసరావు, శేషు, ల్యాబ్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.. అనంతరం పాత మణుగూరు, శివలింగాపురం గ్రామంలో వెలిసిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో నాయరా పెట్రోల్ బంక్ అధినేత మార్తి శ్రీనివాస్, రమేష్, వెంకట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోతుగల్లు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**- కళ్యాణ మహోత్సవానికి హాజరైన సర్పంచ్ ఎలిగేటి తిరుపతి**

**మొగుళ్ళ పల్లి ఫిబ్రవరి 15 నీలగిరి వార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం జరిగింది. శివపార్వతుల కళ్యాణానికి గ్రామంలోని స్వర్ణకారుడు లక్కాపూరి రమేష్ పుస్తెలు, మట్టెలను తీసుకురాగా..దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆ శివపార్వతుల అనుగ్రహంతో ప్రజలంతా కలకాలం సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, పాడిపంటలతో, కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కాగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ మాజీ ఎంపీటీసీ ఎలిగేటి సులోచన-సమ్మయ్య దంపతులు దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా..గ్రామంలోని ప్రజలంతా తండోపతండాలుగా తరలివచ్చి భోజనం చేసి అన్నదాత సుఖీభవ అంటూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లెపల్లి శశికళ-వీరన్న గౌడ్ దంపతులు, మాజీ ఎంపీటీసీ ఎలిగేటి సులోచన-సమ్మయ్య దంపతులు, దేవాలయ కమిటీ అర్చకులు శ్రీధరాచార్యులు, రామానుజాచార్యులు, గ్రామ ఉప సర్పంచ్ రేణికుంట్ల రవి, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ పోచం మైదాన్ సెంటర్లో ఘనంగా

- స్వాతంత్ర సమర యోధుడు సాయుధ తెలంగాణ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మ బిక్షం 104వ జయంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

స్వాతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు ధర్మభిక్షం. వారందించిన పోరాట స్ఫూర్తితో బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడాలి. బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములుప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ,తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మ గాని ధర్మభిక్షం అందించిన పోరాట స్ఫూర్తితో బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటి పాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. కల్లుగీత పనివారల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బైరి తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్లో ధర్మభిక్షం చిత్రపటానికి పూల మాలలు వేసి 104వ జయంతి ఘనంగా నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు . ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ సిపిఐ శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా పీడిత ప్రజల ప్రయోజనాల కోసం ముఖ్యంగా గీత చేనేత మత్స్య రజక తదితర చేతి వృత్తిదారుల సమస్యలపై చట్టసభలలో గళ మెత్తాడని అనేక హక్కులను సాధించి పెట్టిన మహనీయుడని కొనియాడారు. అఖిల భారత గీత పని వారల సంఘంతో పాటు అనేక వృత్తి సంఘాలను, కార్మిక సంఘాలను స్థాపించి వారి హక్కుల కోసం నిరంతరం నిస్వార్థంగా పోరాడినాడన్నారు . పోరాడి సాధించుకున్న హక్కులను ఈనాటి పాలకులు కాలరాస్తున్నారని , ప్రపంచీకరణ విధానాలతో చేతివృత్తులు ధ్వంసమై వృత్తిదారులు ఉపాధి కోల్పోతున్న ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనలో పాలకులు విఫలమైనారన్నారు. వృత్తుల పరిరక్షణ కోసం, వృత్తిదారుల అభివృద్ధి సంక్షేమం కోసం, అంతిమంగా రాజ్యాధికారం కోసం బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల



వారు చైతన్యంతో సంఘటితమై పోరాటాలు నిర్వహించడమే ధర్మబిక్షం కి నిజమైన నివాళులు అర్పించటం కాగలదన్నారు. కార్యక్రమంలో బైరి తిరుపతి గౌడ్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, జిల్లా నాయకులు కట్కోజు చంద్రశేఖర్, లింగబత్తిని రామకృష్ణ ,పి. సూర్య నారాయణ, సారయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన

- శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం ఛైర్మెన్ పైడిపల రఘు చాంద్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం ఛైర్మెన్ పైడిపల రఘు చాంద్ శుభా కాంక్షలు తెలిపారు
మహాశివరాత్రి ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించే మహత్తర పర్వదినమని, శివభక్తి ద్వారా మనసుకు ప్రశాంతత, జీవితానికి సరైన మార్గనిర్దేశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. శివుని అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ధర్మం, న్యాయం, సత్య మార్గంలో నడవాలని ఈ పర్వదినం మనకు సందేశం ఇస్తుందని పైడిపాలా రఘు చాంద్ తెలిపారు. శివరాత్రి ఉపవాసాలు, జాగరణ, అభిషేకాలు, ప్రత్యేక పూజల ద్వారా భక్తులు ఆత్మశుద్ధి సాధిస్తారని, ఇది చెడు అలవాట్లను విడిచిపెట్టి మంచి మార్గంలో నడవడానికి ప్రేరణనిస్తుందని ఆయన పేర్కొన్నారు. శివలింగారాధన ద్వారా సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత పెరుగుతాయని అన్నారు.మహాశివరాత్రి ఉపవాస పూజలు నిర్వహిస్తున్న భక్తులందరికీ ఆ శివయ్య ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, శ్రేయస్సు వెల్లివిరియాలని కోరారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలంతా భక్తిశ్రద్ధలతో శివనామస్మరణ చేస్తూ శాంతి యుతంగా పండుగను జరుపు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పర్వ దినం సందర్భంగా ప్రముఖులు స్థానిక ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్ హన్మకొండ మాజీ ఎమ్మెల్యే. మర్తినేని ధర్మారావు హన్మకొండ ఆర్డీఓ రమేష్ రాథోడ్ కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తహసీల్దార్ కాజీపేట ఎ. రాజు డీ సి సీ ప్రెసిడెంట్ కూడా ఛైర్మెన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి అడిషనల్ కలెక్టర్ హన్మకొండ ఎ. రవి తదితరులు దర్శించారని ఛైర్మెన్ తెలిపారు అలాగే ప్రజల శాంతి భద్రతలను మడికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్యల కిషన్ వారి సిబ్బంది సేవలు అందించారని ఆయన తెలిపారు.



# ఓరుగల్లు శ్రీ శివానందమూర్తి ఆశ్రమంలో వైభవంగా మహాలింగార్చన రుద్రహోమం శివపార్వతుల కళ్యాణం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కర్మానుసారం మోక్ష ఫలితం వస్తుందని మంచి కర్మ అంటే పుణ్యం చెడు కర్మ అంటే పాపం ఈ కర్మ క్షేమం పూర్తి చేసుకుని వారికే మోక్షం ప్రసాదం ఉంచబడుతుందని ఇది ఏ జీవుడికైనా లక్షల జన్మలెత్తినా కూడా కర్మ శేషం రావడం జరగదని కర్మ శేషం ఒక్కటే కాకుండా మోక్ష ఏడ్చా ఇచ్చే రాదని మోక్షిత్ రావడానికి కారణం మొత్తం క్షేమవడానికి సద్గురు యొక్క కృప కావాలని సద్గురువు పరమేశ్వర్ రెడ్డి నియర్ మీ నియమిటి నియమించబడిన వ్యక్తి కాబట్టి ఈ శివరాత్రి నాడు ఆ సర్వేశ్వరుని ఉదయం లేచినప్పుడు నుంచి రాత్రి మర్నాడు పొద్దున వరకు 24 గంటలు శివనామ స్మరణ చేయడం ద్వారా మోక్ష పొందచ్చని మోక్షమే పొందచ్చని దానికి సులువైన మార్గం శివరాత్రి అని అందుకే జన్మకు శివరాత్రి అని అంటారని మన పూజ గురుదేవులు శ్రీ శివానంద మూర్తి ద్వితీయ కుమారుడు సినీ నిర్మాత కందుకూరి రాజశేఖర్ అన్నారు. ఆదివారం సర్చదాములో నిర్వహించిన మహాలింగార్చన రుద్ర హోమం శివపార్వతుల కళ్యాణం అత్యంతము రెండున్నర గంటలలో అశేష జన వాహిని వదిలా అందరి చేత పార్థివలింగ అభిషేకం చేయించడం అనేది బహుశా దేశంలోనే మొదటిసారి అని ఆయన కొనియాడారు వచ్చిన భక్తులకి అంతస్తుతో పని లేకుండా స్థితిగతులతో పని లేకుండా అందరితోటి పంచామృతాలతో 365 లింగాలకి పూజ చేయించి రుద్రవం చూసేలాగా చేసి తర్వాత శోపారాధన కళ్యాణం చూసేలాగా చేసి వారి అనుగ్రహం పొందడానికి అవకాశం కలిగిందని అలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్న శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ చాలా ధన్యవాదాలు ఇలాంటి కల్చరల్ ప్రోగ్రామ్ ట్రస్టుల ద్వారా దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి ఊర్లో సమిష్టిగా ఇలాంటి కల్యాణోత్సవాలలో రుద్రమవాలని అభిషేకాలను నిర్వహించు



కోవాలని దాని ద్వారా ప్రజలందరూ సుభిక్షంగా ఉండటమే కాకుండా శాంతి స్థాపనకు వీలవుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుదర్శన్ రావు బండారు సాయినారాయణ ప్రిఫర లేని గోపీచంద్ సోమ రామయ్య రేపాల కిషోర్ రేపాల రామచందర్ నరేష్ వెంకట రమణ భాస్కర్ నాయక్ అహ్మద్ సుధాకర్ ప్రణీత్ ఇంకా అనేకమంది హాజరయ్యారు ఈ కార్యక్రమం మొత్తం నుంచి సుమారుగా 1500 మంది ప్రజలు హాజరవ్వడం నిజంగా విశేషం వచ్చిన వాళ్ళందరికీ పంచమర్మ పరవాన్నంతోపాటు భోజనాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రభుత్వ ప్రతినిధిగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15**

మహా శివరాత్రి సందర్భంగా భీమేశ్వరాలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి గా మంత్రి గా దక్షిణ కాశి వేములవాడ లో పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది..వేములవాడ ప్రాముఖ్యత కలిగిన దేవాలయం..ఆనాడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం పోరాటం చేశాం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేబినెట్ మంత్రులు శాసన సభ్యుడు చొరవ తో వేములవాడ ఆలయం అభివృద్ధి చేస్తున్నాం.వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో రాష్ట్రమంతా మంచి వర్షాల,తో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్న..రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయం ,సమ్మక్క సారలమ్మ ఆలయం పేదల దేవుడు ప్రజల విశ్వాసం తో ప్రభుత్వం ఈ ఆలయాలను అభివృద్ధి చేస్తుంది..పేదల పట్ల ప్రభుత్వం సానుకూలత గా ఉందని చెప్పడానికి వేములవాడ సమ్మక్క సారలమ్మ ఆలయాల అభివృద్ధి వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండాలని స్వామివారిని కోరుకుంటున్న..ఆది శ్రీనివాస్ ,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యేమహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలువేములవాడ పరమ శివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నా..రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల పాటు మహా శివరాత్రి సందర్భంగా వేములవాడ లో ఉత్సవాలు జరుగుతున్నాయి..రాష్ట్ర ప్రభుత్వం నుండి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి గా సతి



సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించారు..వేములవాడ లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.. భీమేశ్వర ఆలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది..వేములవాడ రాజన్న ఆలయం దక్షిణ కాశి గా పేరు గాంచింది.. లక్షలాది మంది భక్తుల విశ్వాసం ఉండేలా 150 కోట్ల రూపాయల తో 4 ఎకరాల్లో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం.. ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి మంత్రులు ఆలయ అభివృద్ధి పై పర్యవేక్షిస్తున్నారు.. మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు..రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంచి పరిపాలన అందిస్తూ పారదర్శక పాలన అందిస్తూ రాబోయే రోజుల్లో ప్రజా పాలన ప్రభుత్వం రావాలని వేడుకుంటున్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి పట్టణంలో శ్రీవైద్యనాథ స్వామి దేవాలయం వద్ద

- 5000 భక్తులకి పులిహోర,మిలిటరీ వాటర్,మజ్జిగ పంపిణీ...

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల భక్త రామదాసు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు..ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జెర్రిపోతుల అంజని,సోమనబోయిన సాయి నవీన్,రాయపూడి రోహిత్,కాసాని మహేష్,దగ్గుల ఏకనాథ్ రెడ్డి,కాసాని సిద్ధార్థ,యడవల్లి నాగరాజు,తాత అఖిల్,అనంత్ మనోజ్,భూక్య మనోజ్,అనంత మనోజ్,గుండు మహేష్,సోమనబోయిన సాయి నవీన్,రామగిరి చిద్విల్,జెర్రిపోతుల బాబీ,రాచకొండ పవన్ కళ్యాణ్,వెంకట సాయి,గొలుసు పవన్,ఎర్ర శివ,కైలాసపు గోపి,నిమ్మగడ్డ కిరణ్ చింతకాయల సురేష్, మహేష్,మండల పెద్దలు నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు,నెల్లూరి భద్రయ్య,దోసపాటి శేఖర్,రేపూరి హనుమంతరావు,జెర్రిపోతుల సత్యనారాయణ,జాన్ రెడ్డి,మామిడి వెంకన్న,సోమనబోయిన వెంకన్న, దేవరశెట్టి లక్ష్మణరావు,ఎండూరి బ్రహ్మం,గుడిబోయిన వెంకటేశ్వర్లు,లక్కం కొండలు,అయితన పోయిన శ్రీను,దోసపాటి కల్పన,రేగూరి వాసవి,కొండా ఉపేందర్,మాటూరి సుబ్రహ్మణ్యం,వెంకటేశ్వర్లు గాజుల వెంకటేష్, కడియాల నరేష్ , తదితరులు పాల్గొన్నారు..




# ఆకారపు శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో

- మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని స్టేషన్ రోడ్ లోని ఆకారపు శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని స్వామివారికి ఉదయమే మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం జరిగింది తర్వాత రుద్రాభిషేకాలు సద్యోజాత పూజలు జరిగినయి సాయం స్వామివారికి అభిషేకాలు మరియు భస్మాభిషేకము జరిగింది హర్షకులు శ్రీలంక అశోక్ కుమార్ శర్మ ఆధ్వర్యంలోరాత్రి 11 గంటల నుంచి లింగోద్భవ పూజ అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ కుమార్ స్వాతి దంపతులు ఆలయ ఈవో పి కిషన్ రావు భక్తులు సంతోష్ గోపి కిషన్ సాగర్ ప్రవీణ్ పాల్గొన్నారు.



# మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దామర మండల కేంద్రంలోని శివాలయం ల్యాదల్ల గ్రామంలోని శివాలయంలో నిర్వహించిన శివరాత్రి వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయంలో అభిషేకం,అర్చనలు నిర్వహించి భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మికతకు ప్రతీక అని అన్నారు.పరకాల నియోజకవర్గ ప్రజలందరూ శాంతి, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# ప్రజలందరికీ ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహారాజ్

**శంషాబాద్. ఫిబ్రవరి 15. నీలగిరి వార్త**

లంబాడాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రజలందరికీ ఆదర్శప్రాయం అని శంషాబాద్ మండలం పెద్ద తూప్రా తండా సర్పంచ్ ముడవత్ బిక్యా నాయక్ అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని పెద్ద తూప్రా తండ గ్రామపంచాయతీ ఆవరణలో జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రజలందరికీ ఆదర్శమని అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని బిక్యా నాయక్ పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సమాజశీ మంచి కోసం సేవాలాల్ మహారాజ్ కృషి చేశారని తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన

- దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదివారం వరంగల్ నగరంలోని ప్రసిద్ధ కాశిబుగ్గ శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మంత్రి అయినా కొండా సురేఖ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకు పోవాలని దేవుని కోరుకున్నట్లు ఆమె తెలిపారు.




# సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ మార్గం ఆదర్శనీయమ

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆదివారం గీసుగోండ మండలం విశ్వనాధపురం గ్రామంలో నిర్వహించిన సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గిరిజన సాంప్రదాయాల ప్రకారం ఉత్సవ నిర్వహణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బొగ్ బండార్ సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని,అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని, గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని,వారి కృషి మరువలేనిది అన్నారు. గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.



# అంగరంగ వైభవంగా సంతీలాల్ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో భోగ్ బండార్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ బాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాల సందర్భంగా కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. మండలం లోని మంగాపురంతండా, శంకరగిరితండా తదితర గ్రామాలలో అంగరంగ వైభవంగా జరిపారు. శ్రీ మేదమ్మ తల్లి దేవాలయం వద్ద గిరిజనులు ఇలా, పాటలతో సందడి చేశారు. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం లోని మంగాపురతంగా లో కార్యక్రమం ను సర్పంచ్ ధీరావత్ అశోక్రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడరు... సంతాల్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెడువమాచారం భుత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షన ధీరావత్ రాధాకృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యాగ్రామ పెద్దలు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీత్యా, గ్రామ పెద్దలు భూక్యా వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, మోహన్రావు, రమణ, బోడక సుదర్శన్రావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్ పర్సన్ల ఎంపిక నేపథ్యంలో

- మున్సిపల్ కార్యాలయ పరిసరాల్లో నిషేధాజ్ఞలు.
- వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మున్సిపల్ చైర్ పర్సన్ల ఎంపిక నేపథ్యంలో జనగామ, స్టే.ఘ, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపల్ కార్యాలయ వద్ద భద్రత ఏర్పాటు చేసినట్లు సిపి సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. మున్సిపల్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు ప్రకటించారు. నేడు ఉదయం 6 గంటల నుంచి ఎల్లుండి ఉదయం 6 గంటల వరకు ఇవి అమలులో ఉంటాయని, ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నేరమని హెచ్చరించారు.

# శ్రీ భద్రకాళి క్షేత్రంలోని శ్రీ భద్రేశ్వర స్వామి కీ

- మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా విశేష పూజలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

చరిత్రప్రసిద్ధిగాంచిన వరంగల్ మహా నగరంలోని పంచభూత లింగ శైవ క్షేత్రాలలో అగ్నిలింగంగా అత్యంత ప్రాశస్త్యాన్ని సంతరించుకున్న శ్రీ భద్రకాళీ క్షేత్రంలోని శ్రీ భద్రేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని ఆదివారం రోజున ఉదయం గం॥ 05-00ల నుండి శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల దర్శనమునకు వేలాదిగా భక్తులు పోటెత్తారు. ముందుగా వాంఛితార్ధ ప్రదాయకుడైన శ్రీ వల్లభ గణపతిని దర్శించి భద్రేశ్వర స్వామివారికి పంచామృతాలతో, ఫలరసాలు ఇతర విశేష ద్రవ్యాలతో అభిషేకార్చనాదులు, భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. గత ఐదు రోజులుగా ఈ క్షేత్రంలో నిర్వహింపబడుతున్న మహారుద్రయాగం ఈ రోజు ఉదయం గం॥ 11-00లకు జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసింది. దాదాపు 30000వేల మంది భక్తులు ఆదివారం స్వామివారిని దర్శించియుంటారని అంచనా. అనేక మంది ప్రముఖులు ఆదివారం అమ్మవారిని, స్వామి వారలను దర్శించి అగ్నిలింగమూర్తి శ్రీ భద్రేశ్వరుని అభిషేకించి అమితానందాన్ని పొందారు. భక్తుల సౌకర్యార్ధం దేవాలయములో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయుట జరిగినది చల్లటి త్రాగునీరు, పండ్లు, శొండెలు (శనిగలు), కందగడ్డలు భక్తులకు వితరణ చేయుట జరిగినది. జాగరణ నిమిత్తము భక్తుల సౌకర్యార్థం సాయంకాలం గంవ 05-00ల నుండి మరుసటి రోజు ఉదయం గం: 05-00ల వరకు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. శ్రీ చక్ర హాస్పిటల్స్ వారి ఆధ్వర్యవంలో దేవాలయమునకు విచ్చేసిన భక్తుల కొరకు ఒక హెల్త్ క్యాంపు ఒక అంబులెన్స్ ఏర్పాటు చేయుట జరిగినది. దేవాలయ కార్య నిర్వహణ అధికారి రామల సునీత ఆదేశానుసారం దేవాలయ చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు శ్రీయుతులు తొనుపునూరి వీరన్న, గాండ్ల స్రవంతి, రామేశ్వర్రావు, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, మూగ శ్రీనివాసరావు మరియు సిబ్బంది కాంతి కుమార్, హరినాథ్, కృష్ణ, అశోక్ తదితరులు భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఆదివారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ జస్టిన్ శ్రీ సాంబశివనాయుడు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించి తేజోలింగమూర్తియైన శ్రీ భద్రేశ్వరుడిని అభిషేకించారు. వారి వెంట ప్రభుత్వ న్యాయవాది శ్రీ కాకిరాల నర్సింహారావు తదితరులున్నారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రాంరెడ్డి దంపతులు కూడా అమ్మవారిని దర్శించి భద్రేశ్వరుడిని అభిషేకించారు. ప్రముఖ సినీ సంగీత



దర్శకులు శ్రీ ఆర్పి పట్నాయక్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. పూజానంతరం ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యవమున ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. తదుపరి వరంగల్ నగర ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ వనమాల సుధాకర్ దంపతులు అమ్మవారి సేవలకు శాస్త్రవిధిననుసరించి తమిళనాడు కుంభకోణంలో తయారు చేయించిన కాంస్య పాత్రలను ధర్మకర్త శ్రీ తొనుపునూరి వీరన్న చేతులమీదుగా ఆలయానికి సమర్పించారు.

# అంగరంగ వైభవంగా

- శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం
- కనువిందు చేసిన చిన్నారుల జానపద నృత్యాలు

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి16, నీలగిరి వార్త న్యూస్:-**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణం మహోత్సవం నిర్వహించడం జరిగింది, వేలాదిగా భక్తులు పోటెత్తారు, భక్తులదర్శనార్థం ప్రత్యేక క్యూ లైన్ లో ఏర్పాటు చేయడం జరిగింది, చిన్నారులు జానపదా నుత్యాలు కనువిందుగా ఆకట్టుకున్నవి, అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు,చెరుకూరి రవి,పానుగంటి రాఘవులు, కృష్ణారెడ్డి, అన్నపురెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లకావత్ లక్ష్మి, ఉపసర్పంచ్ మారగాని అశోక్, గాది లింగయ్య, చల్లా రమేష్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సాహిత్య సంగ్రామంలో కట్టెకోలకు సత్కారం

- పలువురు సాహితీ ప్రముఖుల అభినందనలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 15:**

రామదాసు సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని కూకట్ పల్లిలో నిర్వహించిన సాహిత్య సంగ్రామంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యను మెమెంటుతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సేవా సంస్థ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. సంగ్రామం వేదికలో పదిమంది కవుల నుండి పది అంశాలను తీసుకున్నారు ఆ పది అంశాలను లాటరీ తీసి సత్యం శివం సుందరం అనే అంశంపై అర్థగంట సమయంలో కవుల చేత కవయిత్రుల చేత కవితలను రాయించారు. అనంతరం సాహిత్య సంగ్రామంలో కవులు చేత కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనం కట్టెకోల మానవత్వం ఆవిష్కరించు శీర్షికన రాసిన కవితను ఆలపించారు. అనంతరం జరిగిన సభలో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం విశ్రాంత రిజిస్టార్ ఆచార్య టి గౌరీ శంకర్, రామదాసు సాహితీ కళా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామదూత కోటేశ్వర రావు, ప్రముఖ కవులు విశ్లేషకులు రామకృష్ణ చంద్రమౌళి, గంటా మనోహర్ రెడ్డి, కుసుమ ధర్మన్న కళా పీఠ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ రాధా కుసుమ, బీమా శ్రీనివాసరావులు నరసయ్యను మెమెంటోతో శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు.



# శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయితీ క్షేత్రం కుంటి భద్రయ్య గుడిలో

- వివిధ రకాల పాల పూలతో పండ్లతో అభిషేకాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

29వ డివిజన్లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయతన క్షేత్రం( కుంటి భద్రయ్య గుడి) లొ శ్రీ మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి చేతుల మీదుగా ఉదయం నాలుగు గంటల నుండి స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు, సాయంత్రం 6 గంటలకు స్వామివారికి వివిధ పండ్లతో అలంకరించి రాత్రి 11:30 గంటల తర్వాత అలంకారం తీసివేసి లింగోద్ బావ కాలములో భక్తులందరిచే అభిషేక కార్యక్రమం నిర్వహించిన తర్వాత అర్చన చేసి శివరాత్రి ఉత్సవం ముగుస్తుందని తెలియజేశారు అదేవిధంగా నేడు ఉదయం 10 గంటలకు స్వామివారికి అన్న పూజా కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది, వరంగల్ వాసవి క్లబ్ సెంట్రల్ వారిచే పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది కళ్యాణ కార్యక్రమము అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయించడం, జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు శ్రీరాముల సురేష్, రాముల బుచ్చిరాజు, యంజాల రమేష్, సారయ్య, బాబు, రుద్ర శ్రీనివాస్, గుండు కేదారి, దుబ్యాల కృష్ణ, సేవా మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయడం జరిగింది. ఆలయ పూజారి కృష్ణమూర్తి తెలియజేయడం జరిగింది.



# కంపచెట్ల మరమ్మత్తు పనులను ప్రారంభించిన

- గ్రామ సర్పంచ్ మొట్టే కురుమయ్య

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 నీలగిరి వార్త:**

పెద్దకొత్తపల్లి మండలం 167వ జాతీయ రహదారి నక్కలపల్లి గేటు నుండి రహదారి ఇరుపక్కల ఉన్నటువంటి కంపచెట్లను గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు గ్రామ సర్పంచ్ మొట్టే కురుమయ్య ఉపసర్పంచ్ కొత్త రవీందర్ రెడ్డి మరియు మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్ స్వామి మరియు గ్రామ పెద్దలఆధ్వర్యంలో గ్రామానికి వచ్చి వెళ్లే ప్రజలకు మరియు గ్రామ ప్రజలకు మూల మలుపు దారులలో యాక్సిడెంట్లు కాకుండా ఉండాలని జెసిబి సహాయంతో ఇరువైపులా ఉన్నటువంటి కంపచట్లను తొలగించే పనిని ప్రారంభించడం జరిగింది.అలాగే కంపచట్లను తొలగించే పనికి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పూర్తిస్థాయిలో మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ మొట్టే చిన్న నర్సింహా,బండి కమలమహేష్, పి. శంకర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మొట్టే శేఖర్, మాజీ వార్డు మెంబెర్ కొమ్మూరి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పెద్దలు బొల్లె ఈశ్వరయ్య, పోలు భాస్కర్ రెడ్డి, కొత్త సురేందర్ రెడ్డి,కొమ్మూరు భాస్కర్ రెడ్డి, మేకల మల్లేష్,వెల్డింగ్ శంకర్, మేకల శ్రీను,విష్ణు, మొట్టే పర్వతాలు తదితర నాయకులు పాల్గొన్నారు.



# బీసీలకు మేయర్, చైర్మన్ పదవుల్లో 42 శాతం వాటా ఇవ్వాల్సిందే

## బీసీ సాధికారిత సంఘం డిమాండ్

- మున్సిపల్ ఎన్నికల్లో బీసీల ప్రభంజనం: 31 శాతం రిజర్వేషన్లతో 53 శాతం స్థానాల్లో గెలుపు
- వేములవాడలో బీసీల రాజకీయ చైతన్యం.. 9 స్థానాలకు గాను 18 చోట్ల ఘనవిజయం
- సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి: కొండ దేవయ్య పటేల్- బీసీ బిల్లుల పెండింగ్ సాకు వద్దు.. పార్టీ పరంగా రిజర్వేషన్లు అమలు చేయాలి: పాలాస నరేందర్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా.. చట్టసభల్లో సముచిత స్థానం కోసం పోరు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలు తమ రాజకీయ చైతన్యాన్ని చాటుకున్నారని, గెలిచిన అభ్యర్థుల నిష్పత్తి ప్రకారం చైర్మన్, మేయర్ పదవుల్లో బీసీలకు 42 శాతం ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మరియు ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో బీసీలకు చట్టబద్ధంగా కేవలం 31.4 శాతం సీట్లు మాత్రమే కేటాయించినప్పటికీ, వారు స్వశక్తితో 53 శాతం స్థానాల్లో విజయం సాధించడం బీసీల రాజకీయ ఎదుగుదలకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా వేములవాడ మున్సిపాలిటీలో బీసీలకు కేటాయించిన 9 స్థానాలకు గాను, ఏకంగా 18 స్థానాల్లో బీసీ అభ్యర్థులు గెలవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కోర్టుల అడ్డంకులు, కేంద్రంలో బీసీ బిల్లుల పెండింగ్ కారణంగా సాంకేతికంగా రిజర్వేషన్లు పెంచలేకపోయినా, రాజకీయంగా పార్టీల పరంగా 42 శాతం పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



గతంలో ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఆ మాటను నిలబెట్టుకుని బీసీలకు మేయర్, చైర్మన్ పదవుల్లో సముచిత వాటా కల్పించాలని వారు కోరారు. బీసీల రాజకీయ సాధికారత కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# బొల్లారంలో మతసామరస్య వెల్లువ: శివయ్య భక్తులకు ముస్లిం సోదరుడి ఫలహార వితరణబొల్లారం

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి (నాగిరెడ్డిపేట్ మండల్)**

మతాలు వేరైనా మానవత్వం ఒక్కటేనని బొల్లారం గ్రామస్తులు మరోసారి చాటిచెప్పారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శివాలయం వద్ద ఆధ్యాత్మికతతో పాటు మతసామరస్యం వెల్లివిరిసింది. శివరాత్రి పర్వదినాన రోజంతా ఉపవాస దీక్షలో ఉన్న భక్తుల కోసం మహమ్మద్ ఉస్మాన్ అనే వ్యక్తి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పండ్లను పంపిణీ చేశారు. పరమశివుని దర్శనానికి వచ్చిన భక్తులకు ఆయన స్వయంగా ఫలహారాలను అందజేయడం గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ఉదారతపై భక్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



# దేవుని తండాలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బంజారాల ఆరాధ్య దైవం, అహింసా మూర్తి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు చందుర్తి మండలం, దేవుని తండాలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తండాలో పండుగ వాతావరణం నెలకొంది. భారీ బైక్ ర్యాలీ: ఉదయం దేవుని తండా నుండి చందుర్తి మండలం వరకు యువకులు, భక్తులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ జైకారాలతో మార్గమధ్యమంతా మారుమోగింది. అనంతరం స్థానిక ఆలయంలో స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణలు మరియు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అజ్మీరా చంద్రు నాయక్, సర్పంచ్ భూక్యా మోహన్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు భూక్యా గబ్బర్ సింగ్, మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ చూపిన శాంతి, అహింస మరియు క్రమశిక్షణ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో తండా గ్రామ పెద్దలు బిక్య, గోపాల్, మొబిలాల్, భూక్యా లక్ష్మన్,బలరాం, రాములు, అగన్, తిరుపతి ,రాజు, గున్యా, మోహన్, మాల్యా, తిరుపతి, గణేష్,రవి,తండా పెద్దలు, యువకులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రేపే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

- ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు: ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) నిబంధనల మేరకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 16వ తేదీన సోమవారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో కౌన్సిల్ సమావేశ మందిరంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం.. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, అధికారులు శ్రీనివాసాచారి, అన్సార్ తదితరులు పాల్గొన్నారు.



# మన ఊరి బడి - మన అస్తిత్వం అక్షరానికి అండగా నిలుద్దాం!

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

గ్రామస్తులందరికీ విన్నపం,మన గ్రామంలో ప్రభుత్వ బడి ఉండటం మనం చేసుకున్న అదృష్టం. మనం నేడు ఏ స్థాయిలో ఉన్నా, ఏ రంగంలో రాణిస్తున్నా.. దానికి పునాది మన ఊరి బడే. మనల్ని తీర్చిదిద్ది, సమాజంలో ఒక గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టిన మన బడికి, తిరిగి కృతజ్ఞత చాటుకునే సమయం ఆసన్నమైంది.

**కార్యక్రమ విశిష్టత:**

**- రుణం తీర్చుకునే సమయం:**

బడి మనకు గౌరవాన్ని ఇచ్చింది; ఇప్పుడు ఆ గౌరవానికి సేవ అనే ఆభరణాన్ని తొడగాల్సిన బాధ్యత మనపై ఉంది.

**- భావి తరాల భవిష్యత్తు:**

ఈ రోజు మనం వేసే అడుగు, రేపటి తరం గర్వంగా చెప్పుకునే చరిత్ర అవుతుంది. మన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇది ఒక బలమైన సందేశం.

**- గ్రామ ఆత్మగౌరవం:**

ఈ కార్యక్రమం కేవలం ఒక వేడుక కాదు, ఇది మన గ్రామ ఐక్యతకు, ఆత్మగౌరవానికి నిదర్శనం.

**ముఖ్య ఉద్దేశ్యం:**

ప్రకృతి మనకు ఇచ్చిన ఈ అద్భుతమైన అవకాశాన్ని వినియోగించుకుని, అందరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించుకుందాం. మన ఊరి బడిని ఉన్నతంగా నిలబెట్టాలనే నా ఈ సంకల్ప సిద్ధి కోసం ప్రతి ఒక్కరూ తరలిరావాలని కోరుకుంటున్నాను.౧ "మన అక్షర జ్ఞానం ఊరి బడి పెట్టిన భిక్ష.. మన ఎదుగుదల ఊరి బడికి మనం ఇచ్చే దక్షిణ."

**రండి.. మన ఊరి బడిని, గ్రామ గౌరవాన్ని మరింత ఉన్నతంగా నిలుపుదాము!**

# మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు పండ్లు, వాటర్, బాటిల్స్ మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ

- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఐదు సంవత్సరాలుగా సుదూర ప్రాంతాల నుండి వేములవాడ కు మహా శివరాత్రికి విచ్చేసే భక్తులకు 20వేల వాటర్ బాటిల్స్ ఒకటిన్నర టన్నుల అరటిపండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని, అంతే కాకుండా హెరిటేజ్ వారు అందించిన 5వేల బటర్ మిల్క్ ప్యాకెట్స్ కూడా భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని భక్తితో చేసే ఇలాంటి సేవా కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు పేరుపేరునా ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కృతజ్ఞతలు తెలియజేశారు నేటి సేవా కార్యక్రమంలో సేవలందించినటు వంటి ట్రస్టు సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్ నాగుల చంద్రశేఖర్ వొడ్యాల వేణు పాత సంతోష్ ప్రతాప నటరాజు గొండ ప్రసాద్ సగ్గు రాహుల్ చల్ల సత్తయ్య పసుల శ్రీనివాస్ చింతపంటి శ్రీనివాస్ మధు కవిత గార్లకు ట్రస్టు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఫిబ్రవరి 17న ఇందిరాపార్క్ వద్ద గీత కార్మికుల నిరాహార దీక్ష

**నీలగిరి వార్త చండూరు మండలం ఫిబ్రవరి 15**

ఫిబ్రవరి 17వ తేదీన ఇందిరా పార్కు వద్ద నిర్వహించే గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కల్లుగీతా కార్మిక సంఘం చండూరు అధ్యక్షులు తాంధారి యాదయ్య గౌడ్, మొగుదాల వెంకటేష్ కార్యదర్శి నల్గొండ జిల్లా చండూరులో ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2026-27 బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిరాహారదీక్ష చేస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది గీత కార్మికులు తరలి రావాలని కల్లుగీత కార్మిక సంఘం చండూరు అధ్యక్షులు తాంధారి యాదయ్య గౌడ్, పిలుపునిచ్చారు. ఈరోజు జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికులకు ప్రతిసారి అన్యాయమే జరుగుతుందన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో 70 కోట్లు మాత్రమే కేటాయించారు అవి కూడా డబ్బులు లేవనే పేరుతో విడుదల చేయలేదు. కేవలం 17 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఈ సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లోనైనా 5 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది. పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచుతామని,ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచుతామని అదికూడా నెల రోజుల లోపే ఇస్తామని చెప్పారు.



# కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి 'షష్టిపూర్తి' వేడుకలు: హాజరైన పార్టీ ప్రతినిధులు

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి షష్టిపూర్తి వేడుకలు ఈరోజు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలో పార్టీ శ్రేణులు మరియు ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

**పాల్గొన్న ముఖ్య అతిథులు:**

ఈ కార్యక్రమంలో రామచంద్ర రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ముఖ్యులు: లక్ష్మణ్ ఠాగూర్ (కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు)జయరాజ్ (ఎక్స్ జెడ్పిటిసి)ప్రేమ్ కుమార్ (వ్యాపారవేత్త)సంతోష్ కుమార్శశాంక్ గౌడ్రామచంద్ర రెడ్డి పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ వేడుకలో ఇతర పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..



# గడ్డంపల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణం మహోత్సవం గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 నీలగిరి వార్త**

తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో శివరాత్రి సందర్భంగా గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణం మహోత్సవం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్, ఆధ్వర్యంలో గ్రామంలో ఊరేగింపు గా పట్టు వస్త్రాలు. వడి బియ్యం. తో ర్యాలీగా వెళ్లి రామలింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర యువకులు శివపార్వతుల వేశాదారులతో, ఆకట్టుకున్నారు. అనంతరం దేవాలయంలో బ్రాహ్మణుల చేత శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్యకు కన్నీటి వీడ్కోలు

## టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్

**చిన్నంబావి మండలం నీలగిరి వార్త**

చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి వీపనగండ్ల మండలం మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్య (70) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచాడు. నేడు వారి అంతిమయాత్ర శనివారం అత్యంత విషాద వాతావరణంలో సాగింది. ఈ అంతిమయాత్రలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ పాల్గొని మాజీ జెడ్పిటిసి పరమల బాలకృష్ణయ్య అంతిమ యాత్రలో పాడె మోసి ఘన నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. 20012005 కాలంలో కాంగ్రెస్ పార్టీ తరపున జెడ్పీటీసీగా గెలుపొందిన బాల కిష్టయ్య, ప్రజల సమస్యల పరిష్కారానికే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మృతి ఉమ్మడి వీపనగండ్ల, చిన్నంబావి మండలాల ప్రజలను తీవ్రంగా కలచివేసింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నంబావి మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, "బాల కిష్టయ్య ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకుడు. పేదల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి, ఆయన లేని లోటు ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు" అని అన్నారు. అంతిమయాత్రలో చిన్నంబావి మండలానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ జడ్పిటిసి బాల కిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు అందరూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లో ఫేర్‌వెల్ డే & వార్షికోత్సవ వేడుకలు

## తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 నీలగిరి వార్త**

మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల కల్వకుర్తి లో ఫేర్‌వెల్ డే మరియు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికారు.డాక్టర్ చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ ఘన స్వాగతం పలికిన సిబ్బంది, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ పాఠశాల యొక్క ముఖ్య ఉద్దేశం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం అని వివరించారు.తాను చదివిన గురుకుల పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగంతో ప్రసంగించారు. ఒక సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి, చిన్నప్పటి నుంచి కష్టాలు ఎదుర్కొంటూ కూలి పనులు చేస్తూ చదువుకున్నానని తెలిపారు. పై చదువుల కోసం హైదరాబాదులోని నిజాం కాలేజీ లో చదివానని, అనంతరం ప్రభుత్వ ఉద్యోగం వచ్చినప్పటికీ ఇంకా ఉన్నత లక్ష్యాలతో రాజీనామా చేసి ప్రొఫెసర్ కావాలనే ఆశయంతో ఉస్మానియా యూనివర్సిటీ లో చేరినట్లు చెప్పారు. ఆ సమయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని వివరించారు.మన ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రోత్సాహంతోనే తాను ఈరోజు తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యుడిగా మీ ముందున్నానని తెలిపారు.విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొనాలని సూచించారు. తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలను పెంచేలా ప్రవర్తించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు కల్పిస్తున్నారని పేర్కొన్నారు.దాదాపు మూడు వేల పాఠశాలలను సందర్శించిన అనుభవంతో ఈ పాఠశాలలో మంచి బోధన సిబ్బంది ఉన్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో గొప్ప మేధావులను తీర్చిదిద్దుతారని నమ్మకం వ్యక్తం చేశారు.క్రీడల విభాగంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక రుద్ర మాధవి అవార్డు (202425) సంవత్సరానికి ఖో ఖోలో బెస్ట్ డిఫెండర్‌గా లహరి అవార్డు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ పాఠశాల నుంచి 34 మంది విద్యార్థులు జాతీయ స్థాయికి, 35 మంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు.5వ తరగతి విద్యార్థులు నారదుని వేషధారణలో మెప్పించిన మధు శ్రీ మరియు సాయి దివ్యలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నాగమణి , ఫిజికల్ డైరెక్టర్ సింధూజ డిఇఓ రమేష్ , ఎం జె పి బీసీ వెల్ఫేర్ బాయ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయకుమార్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ విష్ణు మరియు ఇతరులు పాల్గొన్నారు.




# సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా చెంచు జాతర

## వైభవంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 నీలగిరి వార్త**

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం పరిధిలోని అప్పాపూర్ నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచుల ఆరాధ్యదైవమైన భౌరపూర్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవం మహాశివరాత్రి పర్వదినాన కనుల పండువగా జరిగింది. ఈ కల్యాణోత్సవానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు.నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని లింగాల మండలంలోని నల్లమల్ల కీకారణ్యంలో నెలకొని ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి పురాతన ఆలయంలో కల్యాణోత్సవం నిర్వహించుకోవడం చెంచుల సనాతన సంప్రదాయం ప్రకారం నిర్వహించారు రాష్ట్రంలోని నలుమూలల నుంచి చెంచులు భారీగా తరలి వచ్చారు. వారి సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం చెంచు పూజారులు వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు పెళ్లి మండపం లోకి విగ్రహాలను తీసుకొచ్చారు. ఎమ్మెల్యే దంపతులు పెండ్లి కొడుకు తరఫున చెంచు పెద్దలు పాల్గొని ఎదుర్కోళ్లు నిర్వహించారు. చెంచులు సంప్రదాయబద్ధంగా తప్పెట్లు తదితర మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి కల్యాణ కట్టపై కల్యాణం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆలయ ప్రాంగణంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం కలెక్టర్ వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. జాతరలో సిబ్బందికి సలహాలు సూచనలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., చెంచు గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యా య్యారని, అందుకని అనుకున్నాంగానే ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ..., చెంచుల సంప్రదాయ పద్ధతిలో జాతర నిర్వహించడం అభినందనీయమని, సమ్మక్క సారక్క జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా తీసుకున్న జాతరను విజయవంతం చేసిందని, అదే తరహాలో నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల టిటిపి ప్రాంతంలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి జాతరను సైతం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిందని ఎంపీ సందర్భంగా కొనియాడారు. చెంచుల జీవన ఆర్థిక స్థితిగతులు పంపించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ..... మహాశివరాత్రి సందర్భంగా ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఉంటూ ఆ పరమేశ్వరుని అనుగ్రహం ఉండాలని, ఇక్కడ జరిగే కల్యాణ మహోత్సవంలో పాల్గొనటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. చెంచులు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించానని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇది పేదల ప్రభుత్వమని, చెంచు ప్రజల జీవన నైపుణ్యాలను ప్రతిబింబించేలా జాతర నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరత లేకుండా నిధులను మంజూరు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిధుల మంజూరుతో చెంచు గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నల్లమల్ల ముద్దుబిడ్డ మన రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో నల్లమల్ల అభివృద్ధికి నిధుల మంజూరు తో పాటు ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, ఈ ప్రభుత్వాన్ని చల్లగా చూడాలని, రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భ్రమరాంబిక మల్లికార్జునుల స్వామివార్లను మొక్కుకున్నట్లు, ఎమ్మెల్యే తెలిపారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ అమరేందర్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు ఆలయంలో స్వామి వారిని దర్శించుకోగా చెంచు పూజారులు స్వామి వారి శేష వస్త్రాలను బహుకరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అప్పాపూర్ పెంట సర్పంచ్ నిమ్మల శివమ్మ. అడిషనల్ కలెక్టర్ అమరేందర్ . డిటిడిఓ ఫిరంగి. లింగాల తాసిల్దార్ బి వెంకటేష్. జిల్లా వైద్య అధికారి రవి నాయక్. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. ఎంపీడీవో చంద్రశేఖర్. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్









బాషా. లింగాల ఎస్సై వెంకటేష్ గౌడ్. శిశు సంక్షేమ శాఖ డి డబ్ల్యు ఓ రాజేశ్వరి. అదనపు జిల్లా వైద్య అధికారుల సురేష్ బాబు . లింగాల వైద్య అధికారి ప్రశాంత్. పంచాయతీ కార్యదర్శులు .ఫైర్ అధికారులు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ట్రైబల్ డెవలప్మెంట్ అధికారులు. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భౌరాపురం జాతరకు విచ్చేసిన అధికారులు ప్రజాప్రతినిదులు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 15 నీలగిరి వార్త**

లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ పెంట గ్రామ పంచాయతీ పరిధిలో భౌరాపురం శ్రీశ్రీశ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి వారి వివాహ మహోత్సవానికి పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాగనంము లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్ ను తిలకించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమరేందర్. డిటిడిఓ ఫిరంగి. మరియు లింగాల మండల అధికారులు తాసిల్దార్ బి వెంకటేష్. ఎంపీడీవో చంద్రశేఖర్. వ్యవసాయ అధికారి అనిల్, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ జి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. సిద్దాపూర్ పిహెచ్సి వైద్య అధికారి శివశంకర్. సిడిపిఓ దమయంతి .సూపర్వైజర్ గిరిజ . మాజీ సింగిల్ విండో చైర్మన్ హనుమంత్ రెడ్డి. రాయవరం సర్పంచు పబ్బతి శ్రీను యాదవ్. అప్పయిపల్లి సర్పంచ్ విజయ-కృష్ణ , శ్రీరంగాపూర్ సర్పంచ్ శ్రీశైలం. ఏపీఎం విజయ సైదులు బాలస్వామి. తదితరులు పాల్గొన్నారు.





# మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్యకు కన్నీటి వీడ్కోలు

## మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్

**చిన్నంబావి మండలం నీలగిరి వార్త**

చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి వీపనగండ్ల మండలం మాజీ జెడ్పీటీసీ పరమాళ్ల బాల కిష్టయ్య (70) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచాడు. నేడు వారి అంతిమయాత్ర శనివారం అత్యంత విషాద వాతావరణంలో సాగింది. ఈ అంతిమయాత్రలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ పాల్గొని మాజీ జెడ్పిటిసి పరమల బాలకృష్ణయ్య అంతిమ యాత్రలో పాడె మోసి ఘన నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. 20012005 కాలంలో కాంగ్రెస్ పార్టీ తరపున జెడ్పీటీసీగా గెలుపొందిన బాల కిష్టయ్య, ప్రజల సమస్యల పరిష్కారానికే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన మృతి ఉమ్మడి వీపనగండ్ల, చిన్నంబావి మండలాల ప్రజలను తీవ్రంగా కలచివేసింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, చిన్నంబావి మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, "బాల కిష్టయ్య ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకుడు. పేదల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి, ఆయన లేని లోటు ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు" అని అన్నారు. వీడ్కోలు పలికారు. మాజీ జడ్పిటిసి బాల కిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు అందరూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు







**కొవ్వు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : మహాశివరాత్రి సందర్భంగా కొవ్వూరు పట్టణం కొవ్వూరు మండలంలో గల శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పరమేశ్వరుడికి రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు.ఆదివారం వేకుజాము నుంచి భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ముక్కంటికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు దర్శనాల కోసం భక్తులు బారులు తీరారు. కొవ్వూరు గోష్పాద క్షేత్రం వద్ద తెల్లవారుజాము నుంచి భక్తులు పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించి బాల త్రిపుర సుందరి దేవి సమేత గోపాదేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. గోష్పాద క్షేత్రంలో శ్రీ బాలత్రిపుర సుందరీ సమేత సుందరేశ్వర స్వామి వారిని శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , నాయకులు మద్దిపట్ల శివరామ కృష్ణ , సూరపని చిన్ని . దర్శించు కున్నారు. గోదావరి ఒడ్డున ఉన్న శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారికి తెల్లవారుజాము నుండి విశేష పూజలు పంచామృత అభిషేకాలు నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. అనంతరం సాయంత్రం అంగరంగ వైభవంగా దివ్య కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కొవ్వూరు పట్టణంలో సంస్కృతి పాఠశాల వద్ద వేసి ఉన్న శ్రీ లలితా పార్వతి గోష్పదేశ్వర స్వామికి విశేష పూజలు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు కొవ్వూరు పట్టణంలో గల పాత శివాలయం కొవ్వూరు మండలంలో పంగిడి, తోగమ్మి, ఆరికరేవుల చిడిపి కుమారదేవం పసివేదల దొమ్మేరు మద్దూరు గ్రామాలలో శివాల యాలు భక్తులతో కిటకిటలాడాయి శివనామ స్మరతో మారుమోగాయి. మున్సిపల్ రెవెన్యూ పోలీస్ వైద్య అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో పులిహోర పాలు మజ్జిగ భక్తులకు పంపిణీ చేశారు.

# పండగ వాతావరణంలో మహాశివరాత్రి వేడుకలు

# భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు: కమిషనర్ సత్యనారాయణ





**కాకినాడ**

**నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 15:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలో పండగ వాతావరణం నెలకొన్నట్లు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా నగరంలోని శివాలయాలకు భారీగా తరలి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ దంపతులు నగరంలోని శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహిస్తున్నా రని తెలిపారు. భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యం, తాగు నీరు, వెలుగుదీపాలు వంటి మౌలిక సదు పాయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని చెప్పారు.దేవస్థానం ఈవో శ్రీనివాస్ రామచంద్రరావు మాట్లాడుతూ, మహాశి వరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. దాతల సహకారంతో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పండితులు కామేశ్వర శర్మ, ఫెస్టివల్ ఆఫీసర్ శ్రీనివాసు రావు, కమిటీ సభ్యులు భాస్కరరావు, ఏ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కణుపూర్ మహా శివరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న కంబాల

**- 15 వేల మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం**

**గోకవరం / కోరుకొండ ఫిబ్రవరి 15**

**నీలగిరి వార్త ప్రతినిధి**

కోరుకొండ మండలం కణుపూర్ గ్రామంలో ఆదివారం ప్రారంభమైన, స్వయంభు శ్రీ భ్రమరాంబిక సంహిత మల్లికార్జున స్వామి 64వ మహాశివరాత్రి మహోత్సవాల్లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామ సేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అయనకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు, మహిళలు, హరతులు పట్టి, ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. తొలిత గ్రామంలోని నూకాలమ్మ అమ్మవారి అలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ భ్రమరాంబిక సంహిత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయం వద్ద 15 వేల మంది భక్తులకు కంబాల శ్రీనివాసరావు సొంత విరాళంతో అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గతంలో గ్రామంలో జరిగిన సోమాలమ్మ గుడి వద్ద అన్న సమారాధన కార్యక్రమానికి ప్రకటించిన లక్ష రూపాయలు విరాళం చెక్ ను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి హిందూ ధర్మ పరిరక్షణ కోసం నిరంతర కృషి చేస్తూ, కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. మన ధర్మాన్ని రక్షించుకోవడం కోసం అందరూ కలిసికట్టుగా నిలబడాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్య,ఆర్థిక పరంగా ఎంతో మంది పేదలకు సహాయం అందజేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు యువత



యువత పాల్గొన్నారు.

# శివపార్వతులను దర్శించుకున్న ఎమ్మెల్యే

**- అంబేద్కర్ కోసం**

**జిల్లా ముమ్మిడివరం నియోజవర్గం**

**కాట్రేనికోన నీలగిరి వార్త ప్రతినిధి**

మహాశివరాత్రి సందర్భంగా పుణ్యక్షేత్రమైనటువంటి కుండలేశ్వరం పార్వతీ పరమేశ్వరుని దర్శించుకున్న ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మత్స్యశాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్నాగిడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు, గోకర కొండ సత్యనారాయణ మూర్తి, బండారు ఏసు, గంగుమళ్ల భద్ర రావు, వంగ దుర్గ బాబు, బండారు ఏసు, పిఎస్ఎన్ రాజు, సూరిబాబు రాజు, మోటే పల్లి శివ, చింతలపూడి బాబి, తదితరులు




# శాలివాహన కుమ్మరి కుల బాంధవుడు మాజీ ఎమ్మెల్సీఐలాపురం వెంకయ్య మృతికి సంతాపం

**అమలాపురం, ఫిబ్రవరి 15**

**నీలగిరి వార్త ప్రతినిధి**



శాలివాహన కుమ్మరి కుల బాంధవుడు రాష్ట్ర శాలివాహన సంఘం అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్సీ అయినటువంటి ఐలాపురం వెంకయ్య స్వర్గస్తులైనందుకు కోనసీమ శాలివాహన సంక్షేమ సంఘం ద్రిగ్భాంతి వ్యక్తం చేసింది ఆయన కుమ్మరి కులానికి ఎన్నో సేవలు చేసి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచి కులం గొప్పతనాన్ని చాటిన మహోన్నత వ్యక్తి ఒక మహా శిఖర కోల్పోవడం చాలా బాధాకరం వెంకయ్య విజయవాడలో హోటల్ ఐలాపూర్ అధినేతగా ఉంటూ సంఘానికి ఎంతో సేవ చేసి కుమ్మరి పేద కుటుంబాలకు ఎంతగానో తోడ్పడినారు వీరి మరణం శాలివానులకు ఎంతో లోటని కుల పెద్దను కోల్పోయామని బాధపడ్డారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మానేపల్లి వీర బ్రహ్మంగారు కార్యదర్శి దాలిపర్తి భీమేశ్వర రావు , సంఘ సలహాదారుడు దొడ్డిపట్ల శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు వెల్ల త్రిమూర్తులు, సఖినేటిపల్లి పెద్దిరాజు , పుల్లటి కుర్తి రత్నం, ర్యాలీ శ్రీనివాస వడియార్ , అధికార ప్రతినిధి ఆదుర్తి నారాయణమూర్తి, పాలకొల్లు వెంకటరమణ, చిరుతపుడి హేమలత, మంతెన శ్రీనివాస్, మంతిని లక్ష్మి మౌనం పాటించారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

# టీడీపీ మండల ఆధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి

**మంత్రాలయం, ఫిబ్రవరి 15 నీలగిరి వార్త**

మంత్రాలయం: సీఎం సహాయ నిధి నిరు పేదలకు వరమని టీడీపీ మండల ఆధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి అన్నారు.ఆదివారం రోజున కర్నూలు జిల్లా మాజీ టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు మాలపల్లి గ్రామానికి చెందిన ఈరమ్మకు మంజూరై అయిన సీఎం సహాయ నిధి 20 వేల చెక్కును స్దానిక ప్రవేయిట్ వసతి గృహంలో లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షపాత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వట్టెప్ప చిన్న సుంకప్ప , బిసి సెల్ జనరల్ సెక్రటరీ వట్టెప్ప నరసింహ, ఏబు, సున్నం రఘు, తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధార్థ ఆటో యూనియన్ ఉచిత సేవలు

**నీలగిరి వార్త ప్రతినిధి**

కాట్రేనికోన సిద్ధార్థ ఆటో యూనియన్ ఆదివారం కుండలేశ్వర స్వామి భక్తులకు :ఉచిత ఆటో సర్వీస్ ను ప్రారంభించింది. సుమారు 30 ఆటోలను ఇందుకు కేటాయించారు. తాసిల్దార్ కార్యాలయం నుండి కుండలేశ్వర స్వామి ఆలయం వరకు భక్తులను ఉచితంగా చేరవేస్తారు. అనంతరం అటు నుంచి వచ్చే భక్తులను కూడా ఉచితంగా దింపుతారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద వీరు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. సిద్ధార్థ ఆటో యూనియన్ సేవలను పలువురు కొనియాడుతున్నారు.






# పలివెల ఉమాకొప్పులింగేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు

**- స్వామివారి రథోత్సవాన్ని ప్రారంభించిన బండారు**

**కొత్తపేట నీలగిరి వార్త ప్రతినిధి**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖశైవక్షేత్రం పలివెల శ్రీ ఉమాకొప్పు లింగేశ్వరస్వామి వారి ఆలయాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అధికారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే రథోత్సవాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలందరికీ శివానుగ్రహం ఉండాలి - ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం ఫిబ్రవరి 15 నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రజలందరికీ శివానుగ్రహం ఉండాలని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. మహా శివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే ఆదివారం వివిధ శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వీరంపాలెంలో గరిమెళ్ల వేంకట రమణ శాస్త్రి శివాలయం నిర్మించి, తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో పేరు,ప్రఖ్యాతులు తీసుకు వచ్చారని అన్నారు. కృష్ణాయపాలెంలో శివాలయానికి అన్న సంతర్పణ నిమిత్తం రూ.39,000 విరాళం ఇచ్చారు. 1వార్డులో ఉన్న విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాలువ గట్టున ఉన్న పెద్ద శివాలయం లో ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు.